ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 285 విజయవాడ, ఏప్రిల్ 18, 1969 శుక్రవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-1

మొక్కల నుంచి మాంసకృత్తులు

అస్లో, ఏప్రిల్ 17— బయోఫాలను, సైటీరియాలను మొలిచే ఒకవిధమైన మొక్కల ఆకుల నుంచి మాంసకృత్తులను తయారు చేయవచ్చునని ఒక నార్వేజియన్ శాస్త్రవేత్త తనిపెట్టారు. ఈ మొక్క ప్రోటీను బాలా రుచికరంగా వుంటాయట. దీనిలో పుష్టికరమైన ఇతర ఆహారపు విలువలు కూడా కలవట. మాంసంలోను, చేపలలోను వుండే మాంసకృత్తులవలె ఈ మొక్క నుంచి తయారుచేసే మాంసకృత్తులు కూడా శక్తివంతమైనవట.

ముఖ్యమంత్రి నివాస భవనంముందు ప్రదర్శకుల ధరణా

ముఖ్యమంత్రి భరోసా

మరొక ముగ్గురు మంత్రుల గృహాలవద్ద పికెటింగ్: 70 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 17—

తెలంగాణా ఆందోళన సందర్భంలో ధరణ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి నివాస భవనం ముందు కూడా జరిపారు. రెండు బృందాలుగా ధరణ జరిపారు. "జై తెలంగాణా", "సి. ఎం. డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.

ముఖ్యమంత్రి నివాస భవనం ముందు ధరణను విలిపివేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ జనసంఘం శాఖకు భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ ఆదేశం పంపారు.

బాలుడు ఒక బృందంగాను, బాలికలు మరొక బృందంగాను ధరణ జరిపారు. వారిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

మూడు నెలలుగా జరుగుతున్న ఆందోళనలో ముఖ్యమంత్రి నివాస భవనంవద్ద ప్రదర్శన జరగడం ఇదే ప్రథమం. అయితే, ముఖ్యమంత్రి ఢిల్లీ వెళుతున్నప్పుడు, తిరిగి వచ్చినప్పుడు బేగంపేట విమానాశ్రయం వద్ద ఇంతకుపూర్వం ప్రదర్శనలు జరిగాయి.

మంత్రులు శ్రీ వి. బి. రాజు, శ్రీ సిద్దారెడ్డి, శ్రీ టి. వి. రావులు నివాస భవనాల ముందు కూడా నేడు ధరణ జరిగింది.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం ముందు, స్కెచేరియట్ వద్ద కూడా ధరణ జరిగింది.

నేటి మధ్యాహ్నం వరకు 70 మందిని పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో 27మంది బాలికలు.

రాజభవన్‌వద్ద 12 మంది జనసంఘం కార్యకర్తలు ధరణ జరిపారు. వీరినికూడా పోలీసులు అరెస్టుచేశారు.

"రాజభవన్ ముందు ధరణను రద్దుచేయండి"

జనసంఘం ఆంధ్ర శాఖకు శ్రీ బాజ్‌పాయ్ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— తెలంగాణా సమస్యపై ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కోరుతూ రాజభవన్ ముందు చేస్తున్న ధరణను విరమించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ జనసంఘం శాఖకు భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ ఆదేశం పంపారు.

బొంబాయిలో 25, 26, 27 తేదీలలో జరగనున్న పార్టీ వార్షిక సమావేశంలో ఈ సమస్యను క్షుణ్ణంగా చర్చించగలమని, ఆ తర్వాత గైకొనే నిర్ణయాల మేరకు ఆందోళన జరపవచ్చునని ఆయన పేర్కొన్నారు.

"ముఖ్యమంత్రి విమర్శ వింతగా ఉన్నది"

శ్రీమతి సదాలక్ష్మి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షురాలు శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, ముఖ్యమంత్రి అన్న మాటలను ఖండించి, ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుతూ 95 శాతం తెలంగాణా ప్రజలు బహిరంగంగా ముందుకు వచ్చారని తెలియజేశారు.

పరిస్థితి అదైనప్పుడు, అనేక పర్యాయములు అది ఋజువైనప్పుడు, ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని ముఖ్యమంత్రి పాత సిద్ధాంతాన్నే పట్టుకు వ్రేళ్ళాడటం వింతగా ఉందని ఆమె అన్నారు.

ముషీరాబాద్ జైయిల్ వద్ద లాఠీచార్జీ

పెక్కుమందికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17— ముషీరాబాద్ జైయిల్ ముఖద్వారం ల పల విన్న సాయంత్రం జైయిలర్ ఆఫీసుముందు కేంద్ర రిజర్వుడు పోలీసులు చేసిన లాఠీచార్జిలో పెక్కుమంది విద్యార్థులకు, ఖైదీలకు, ఇంటర్వ్యూల కోసం వచ్చినవారికి లాఠీదెబ్బలు తగిలాయని తెలుస్తున్నది.

గందరగోళం ఏమిటని చూడడానికి జైలువరికి వచ్చిన జైయిలర్ శ్రీ రాజారెడ్డిని రిజర్వు పోలీసులు దొక్కా పట్టుకొని కొట్టారట. ఆయన అప్పుడు సివిల్ డ్రస్‌లో వున్నారు, గేటు జైలువరికిలాగే ప్రయత్నం చేశారట.

కొందరు ఖైదీలకు, రిజర్వు పోలీసులకు వారు కొట్టడంచి జైలులకు వసుండగా ఘర్షణ జరిగిందని, జైయిలుకు చేరేవరకు లాఠీలోనే ఎముకలు విరుగకొట్టారని తెలుస్తున్నది.

కనీసం నలుగురైదుగురు ఖైదీలకు దెబ్బలు, ఎముకలు విరగగా, వారిని రాత్రి పొద్దుపోయిన తర్వాత ఆసుపత్రికి మార్చారట.

పాట్నాలోని న్యూ స్కెచేరియట్ వద్ద ఏప్రిల్ 16వ తేదీన సమ్మె చేస్తున్న ఇరవై ఇద్దరు కాలేజీ అధ్యాపకులను అరెస్టు చేయడంలో నిర్బంధితులైన అధ్యాపక సత్యాగ్రహుల సంఖ్య 112 కు పెరిగింది.

"హైదరాబాదు నుంచి మీ ఆఫీసరుగారు ఫ్యామిలీతో క్యాంపు విజయవాడ వచ్చారట దేనికి ?"

"భయపడి కాదు—అక్కడి కంటె ఇక్కడ చల్లగా వుంటుందని !"

"బహిరంగ సభల్లో ప్రసంగించండి"

ముఖ్యమంత్రికి సికిందరాబాద్ నాయకుల సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 17 — రాష్ట్ర ముఖ్యమంత్రి విన్న చేసిన ప్రకటనను ఖండిస్తూ, తెలంగాణా విషయంలో ప్రజలను ఒప్పించేందుకు బహిరంగంగా ముందుకు వచ్చి, బహిరంగసభలో ప్రసంగించవలసిందని కోరుతూ ప్రజాసమితి సికిందరాబాద్ శాఖ అధ్యక్షులు శ్రీ నగం కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వై. రావు నేడొక ప్రకటన చేశారు.

తమ పార్టీ సభ్యులతో సహా మొత్తం ప్రజలు రాజీనామా యివ్వమని కోరినప్పటికీ, ముఖ్యమంత్రి పదవికి అంటిపెట్టుకొని ఉండడం తా మెచ్చుకోదగిన విషయమేనని కూడా వారు తెలియజేశారు.

ప్రధాని అష్టసూత్ర పథకానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

తెలంగాణా అభివృద్ధి కమిటీ, ప్రణాళిక అమలు కమిటీల ఏర్పాటుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 17—

తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించిన అష్టసూత్ర పథకాన్ని రాష్ట్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

ప్రధాని అష్టసూత్ర పథకంలో సూచించినట్టు తెలంగాణా అభివృద్ధి కమిటీని, ప్రణాళిక అమలు కమిటీని ఏర్పాటు చేయడానికి కూడా మంత్రివర్గం నిర్ణయించింది.

తెలంగాణా అభివృద్ధి కమిటీకి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుంటారు. ఇందులో మంత్రివర్గంలోని తెలంగాణా మంత్రులు, ప్రాంతీయసంఘం అధ్యక్షుడు, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు సభ్యులుగా వుంటారు.

ఏండవర్ష ప్రణాళికలో తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కార్యక్రమాల ఆర్థిక, భౌతిక లక్ష్యాలను ఏ మేరకు సాధించినదీ పరిశీలించడం ఈ కమిటీ కర్తవ్యం

ప్రణాళిక అమలుకు ఉద్దేశించిన కమిటీ అధికారస్థాయిలో వుంటుంది. ఈ కమిటీలో ప్లానింగ్ కమిషన్ సలహాదారు, కేంద్ర ఆర్థిక, హోమ్‌మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వం ప్రతినిధి వుంటారు. దానికి ప్లానింగ్ సలహాదారు అధ్యక్షుడు. ఈ కమిటీ ప్రణాళికా పథకాలు తెలంగాణాలో ఏ మేరకు అమలు జరుగుతున్నదీ ఎరిశీలిస్తుంది.

ప్రయివేట్ ప్రాక్టీసు రద్దుచేసిన దృష్ట్యా అసిస్టెంట్ సివిల్ సర్జన్‌ల నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సును 33⅓ నుంచి 50 శాతం వరకు పెంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ పెంపుదలవల అసిస్టెంట్ సర్జన్లకు అలవెన్సు 250 నుంచి 300 రూపాయల వరకు లభిస్తుంది.

సికింద్రాబాద్ సమీపంలో రైళ్ల అటకాయింపు

37 మంది అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 17 — సికింద్రాబాద్ నాడి సెక్షన్‌లో అలారం గొలుసులాగి ఒక పాసెంజర్ రైలును గుళ్ళగూడా సమీపంలో నిలిపివేసినందుకు శంకరపల్లి సేషన్ వద్ద నేడు 37 మంది వ్యక్తులను పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు. రైలును వారు 24 నిమిషాలసేపు నిలిపివేశారు.

అయితే ఆందోళనకారులు తిరిగి ఆ రైలును పట్టిగడ్డవద్ద అలారం గొలుసు లాగి ఆపివేశారు, అంతకు ముందుగా కస్టడీలోకి తీసుకొన్నవారిని విడుదల చేయాలని వారు కోరారు.

45 నిమిషాలసేపు నిలిపివేసిన తరువాత రైలు తిరిగి బయలుదేరింది.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 17— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. అక్కడ ఆయన జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలలో పాల్గొంటారు 21 వ తేదీన తిరిగివస్తారు.

రైలు ప్రేల్చివేతకు ఆకాశరామన్న బెదరింపు

బెంగుళూరుకు క్షేమంగా సికిందరాబాద్ బండి పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— రైలును ప్రేల్చివేయగలమని ఎవరో ఆకాశరామన్న బెదరించిన దృష్ట్యా సికిందరాబాద్- బెంగుళూరు రైలు ప్రయాణాన్ని అధికారులు నిన్నర్రాత్రి సుమారు గంటవరకు ఆపివేశారు.

ఈ ఆకాశరామన్న ఉత్తరం సికిందరాబాద్ స్టేషన్‌కు బట్వాడాఅయింది. తక్షణమే రైల్వే రక్షణాధికారులు రైలును క్షితంగా పరిశీలించారు. ప్రమాదం ఏమీ ఉండదని అధికారులు ధృవీకరించుకొన్న తరువాతనే రైలు స్టేషన్‌ను వదలింది.

సెంట్రల్ పోలీసు స్టేషన్ ముందు ముందుగా అనుమతి తీసుకోకుండా కరపత్రాలు పంచినందుకు 15వ చేసిన 19 మంది దక్షిణాఫ్రికా విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసినట్లు జోహాన్స్‌బర్గ్ వార్త.

"ఉపరాష్ట్రం ఏర్పాటే సమస్యకు పరిష్కారం"

తెలంగాణా ఆందోళన తీవ్రరూపం దాల్చినట్టు ఢిల్లీలో శ్రీ లక్ష్మణ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

తెలంగాణా సమస్య పరిష్కారానికి, అస్సాంలో మాదిరిగా ఉపరాష్ట్రం ఏర్పాటుచేయడం మినహా వేరే గత్యంతరం లేదని, ఆంధ్రప్రదేశ్ మాజీ సమాచార మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నిన్న ఇక్కడ స్పష్టంచేశారు.

తెలంగాణా సమస్యపై చర్చలు జరిపే నిమిత్తం ప్రధాని ఆహ్వానంపై ఇక్కడకు వచ్చిన శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న రాత్రి ప్రధానితో చర్చలు జరిపారు.

తెలంగాణాలో ఆందోళన సమసిపోలేదని మంగళవారం బంద్ మారుమూల గ్రామాలలో కూడా విజయవంతమైనదని శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న వత్రికా గోష్ఠిలో చెప్పారు.

ప్రజల అభిప్రాయాలను అమలుచేసే వారు రాష్ట్రానికి న్యాయం చేకూర్చడం లేదని ఆయన అన్నారు. హైదరాబాద్ వచ్చి పరిస్థితిని స్వయంగా తెలుసుకోవాలని ప్రధాని శ్రీమతి గాంధికి తాను నచ్చజెప్పనున్నట్టు శ్రీ లక్ష్మణ్ చెప్పారు.

తెలంగాణా ఉద్యమం ఇప్పుడు అన్ని చోట్ల తీవ్రరూపం దాల్చింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రజలు కోరుతున్నందున, ఉపరాష్ట్ర ప్రతిపత్తి కోసం వారికి నచ్చజెప్పడం కూడా కష్టసాధ్యమని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

తెలంగాణాకు ఉపరాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వడంవల్ల, దీని బడ్జెట్‌ను, అభివృద్ధి ప్రణాళికలకు అదే రూపొందించుకొనడానికి అవకాశ ముంటుందని. సమైక్య ఆంధ్రప్రదేశ్ అనుకూల వాదియైన తనను రాష్ట్రంలో అణచివేత విధానాలు బాగ కలిగిస్తున్నాయని తుదకు కాంగ్రెసు వారికికూడా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధించారని ఆయన చెప్పాడు.

జనసంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ కూడా హైదరాబాద్ వచ్చినప్పుడు ఆందోళన ఉధృతిని చూశారు. సమస్య పరిష్కారానికి తీవ్ర చర్య అవసరమని ఆయన భావించారని ప్రధాని ప్రకటించిన అష్టసూత్ర పథకాన్ని తెలంగాణా ప్రజలు తిరస్కరించారని శ్రీ లక్ష్మణ్ వివరించారు.

తెలంగాణా మిగులు నిధుల నిర్ణయానికి ప్రత్యేక కమిటీ నియామకం అవసరం లేదని, రాష్ట్రమే ఆ పనికి ఒక జడ్జికి అప్పగించవచ్చునని, తెలంగాణాప్రాంతీయ సంఘం దాని తాత్కాలిక వివేదికలో గత కొద్ది సంవత్సరాలుగా రెవిన్యూ మిగులు క్రింద తెలంగాణాకు రు. 107 కోట్లు కేటాయించారని స్పష్టం చేసిందని శ్రీ లక్ష్మణ్ తెలిపారు.

హైదరాబాద్, ఏప్రిల్ 27— మెట్రిక్యులేషన్ పరీక్షలు లగడ తెలియజేసినట్టుగా ఏప్రిల్ 21 వ తేదీ నుంచి జరుగుతాయని విశ్వవిద్యాలయంవారు నేడు స్పష్టం చేశారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 17— విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 102.2 డిగ్రీలు (ఫారన్ హైట్.)

హైదరాబాద్‌లో : 107.6 డిగ్రీలు.

రాయచూరు ప్యాసింజరుపై రాళ్ళ వర్షం

25 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— దాదాపు నూరుమంది తెలంగాణా ప్రదర్శకులు నేడు శంకరపల్లి సమీపాన సికిందరాబాద్—రాయచూర్ ప్యాసింజర్‌మీద రాళ్ళు రువ్వినట్టు దక్షిణ మధ్యరైల్వే అధికారవర్గాలు తెలియజేశాయి.

ఈ సందర్భంలో 25 మందిని కస్టడీలోకి తీసికొని, గుంపును చెదరగొట్టినట్టు తెలియవచ్చింది.

శ్రీ కాకాని కారుపై రాళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 17 — ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం కారుపై తెలంగాణా ఆందోళన కారులు నేటి మధ్యాహ్నం నాంపల్లి సమీపంలో రాళ్ళు రువ్వారు.

శ్రీ వెంకటరత్నంకు ఎటి గాయాలు తగలలేదు. అయితే ఆయన కారు మాత్రం స్వల్పంగా దెబ్బతిన్నది.

రాష్ట్రంలో పరిస్థితి

రాజకీయేతర సంస్థల సదస్సులో చర్చించాలని శ్రీ సంజీవయ్య సూచన

ఉభయ ప్రాంతాలలో సుహృద్భావపూర్వక సంబంధాల పునరుద్ధరణకు దోహదం చేయాలని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 17—

రాష్ట్రంలో ప్రస్తుతం వున్న పరిస్థితిని గురించి చర్చించడానికి రాజకీయ పక్షాలతో ప్రమేయం లేనివారి సదస్సు ఏర్పాటు చేయాలని, సర్వోదయ, భారత సేవక్ సమాజ్ నాయకులను కూడా ఇట్టి సదస్సుకు ఆహ్వానించాలని కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య నేడు సూచించారు.

రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల మధ్య సుహృద్భావ పూర్వక సంబంధాల పునరుద్ధరణకు ఈ సదస్సు కృషి చేయాలని కూడా శ్రీ సంజీవయ్య అన్నారు.

శ్రీ సంజీవయ్య మొన్న ఆదివారం నాడు న్యూఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ప్రస్తుత ఆందోళనపై తిన్నాలి పాయాలను ఆయన తెలుసుకున్నారు కిర్బందరాల్ వున్న శ్రీ కె. అచ్యుతరెడ్డి, శ్రీ ఎస్. కె. గిరిలకూడా ఆయన కలుసుకున్నారు.

తెలంగాణా ప్రజాసమితి తాత్కాలిక చెయిర్మన్ శ్రీమతి సదాలక్ష్మి విన్న శ్రీ సంజీవయ్యతో సంప్రతింపులు జరిపారు. సర్వోదయ, భారత్ సేవక్ సమాజం నాయకులు కూడా ఆయనను కలుసుకున్నారు.

శ్రీ సంజీవయ్య రేపు కర్నూలు వెళతారు. తిరిగి 21 వ తేదీ రాత్రికి ఇక్కడకు వస్తారు. ఆయన తిరిగి 23 వ తేదీన ఢిల్లీ వెడతారు.

న్యూఢిల్లీ తిరిగివెళ్ళిన తరువాత ప్రధానికి వివిధ నాయకుల అభిప్రాయాలు శ్రీ సంజీవయ్య తెలియజేస్తారు.



1969 ఏప్రిల్ 18 శుక్రవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ విదియ
విదియ: రా॥ 1-31 భరణి: రా॥ 8-39
శేష వర్జ్యం: ఉ॥ 6-59 వరకు

1969 ఏప్రిల్ 19 శనివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ తదియ
తదియ: రా॥ 3-05 కృత్తిక: రా॥ 10-43
వర్జ్యం: ఉ॥ 9-41 నుంచి 11-25 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

గడుసుదనం

తుపాకి కాల్పులు ఎక్కడ జరిగినా, వాటిపై విచారణ జరగాలని ఆందోళన చేయడం కమ్యూనిస్టులకు పరిపాటే.

తుపాకి కాల్పులు జరిగిన కొన్ని సందర్భాలలో పోలీసులు మితిమీరి ప్రవర్తించి వుండవచ్చు. అలాంటి సందర్భాలలో నిష్పాక్షికంగా విచారణ జరిపించడం సమంజసమే. కాని, మొన్న పశ్చిమ బెంగాల్‌లోని కాసీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో జరిగిన పోలీసు కాల్పులపట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం వైఖరి విచిత్రంగా వున్నది.

ఆ ఫ్యాక్టరీలో ఏప్రిల్ 8వ తేదీన జరిగిన పోలీసు కాల్పులలో కొందరు మరణించడం జరిగింది. కాగా, ఆ కాల్పులపై విచారణ జరగాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కోరక పూర్వమే వాటిని గురించి దర్యాప్తు జరపడానికి కేంద్రం ఒక కమిషన్‌ను నియమించింది

తుపాకి కాల్పులు జరిగినప్పుడు నిష్పాక్షికమైన విచారణ జరగాలని ప్రతిపక్షాలు కోరడం, అందుకు ప్రభుత్వం తిరస్కరించడం సర్వసాధారణంగా జరిగే వ్యవహారమే. కాని, కాసీపూర్ సంఘటన విషయంలో ఒక న్యాయమూర్తి చేత విచారణ జరిపించడానికి కేంద్ర ప్రభుత్వం-కారణాలు ఏవైనా కానివ్వండి-వెంటనే నిర్ణయించడం హర్షదాయకం కాదా? ఇందుకు సంతృప్తి ప్రకటించడానికి బదులు విచారణ సంఘం నియామకంపై బెంగాల్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తున్నది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తనతో సంప్రతించనే లేదని పేచీ పెడుతున్నది.

కాని, తన రాష్ట్రంలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కేంద్రప్రభుత్వానికి తెలియజేయడం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విధి కాదా? అయినా, ఈ విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం క్షమతో ఒక్కమాట అయినా అనలేదని మొన్న లోకసభలో హోం మంత్రి శ్రీ చావన్ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి విచారణ సంఘం నియామకం విషయాన్ని తెలియజేసినట్టు కూడా పార్లమెంటులో ప్రభుత్వం తరపున జవాబు చెప్పడం జరిగింది.

అయినా, కాల్పులు జరిగింది కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫ్యాక్టరీ ఆవరణలో. అయినప్పుడు, వాటిపై విచారణ జరిపించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా? తానే ఒక విచారణ సంఘాన్ని నియమించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వుద్దేశమా?

ఇది యిలా వుండగా, కాసీపూర్ కాల్పులకు బాధ్యులైన రక్షణశాఖ ఉద్యోగులను తనకు తానుగా అరెస్టుచేయాలని, వారిని విచారించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తాపత్రయపడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలలో కేంద్రం జోక్యం కల్పించుకుంటున్నదని ఆరోపించే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఇది కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలలో తాను జోక్యం కలిగించుకోవడమని తెలియదా?

కేంద్రంతో అయినదానికీ, కానిదానికీ గిల్లికజ్జాలు పెట్టుకొనడమే పశ్చిమబెంగాల్ ప్రభుత్వం విధానమైతే, కేంద్రం తనతో సత్సంబంధాలను నెలకొల్పుకొనడంలేదని అది ఆరోపించడం గడుసుదనం కాదా?

కేంద్ర ప్రభుత్వంతో రాజ్యాంగ సంబంధమైన సంక్షోభాన్ని సృష్టించుకొనడం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదు, తెగేవరకు త్రాడు లాగి, తెగిపోయిందని కేకలు పెట్టి ప్రయోజనమేమున్నది?

కేంద్ర, రాష్ట్రాల సంబంధాలను రాజ్యాంగం స్పష్టంగానే నిర్వచించింది. నిబంధనలను తు చ. తప్పక అమలు పరచడమే కాకుండా ఈ సందర్భంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒక విధమైన "ప్రవర్తనా నియమావళి" కూడా అవసరంగా కానవస్తున్నది. నేటి నుంచి రెండురోజులపాటు ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధీ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరుపనున్న సమావేశంలో ఈ విషయమై నిర్దిష్టమైన నిర్ణయాలు జరిగి, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావు వుండబోదని ఆశించుదాము.

పరీదాబాద్‌లో కాంగ్రెసు మహాసభకు ఏర్పాట్లు

చండీఘర్, ఏప్రిల్ 17— భారత జాతీయ కాంగ్రెసు 72 వ మహాసభ ఏప్రిల్ 25 వ తేదీ నుంచి పరీదాబాద్‌లోని ప్రత్యేకంగా నిర్మించిన "నెకిరామ్‌శర్మ నగర్"లో జరుగుతుంది.

ప్రతినిధుల సౌకర్యార్థం అయిదువందల కార్లను 50 బస్సులను సేకరించడానికి కాంగ్రెసు మహాసభ ఆహ్వానసంఘం నిర్ణయించింది.

ప్రస్తుతం నిర్మాణమైన ఏర్పాట్లపకారం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పకు హరియానా సరిహద్దులో స్వాగతం చెప్పి, ఊరేగింపుగా మహాసభ జరిగే "శర్మ నగర్"కు తోడ్కొని రావలసి వుంటుంది.

మూడువేల మందిలో సేవా దళాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మొన్నటినుంచి సేవాదళ శిబిరం ఎని చేస్తున్నది.

ఆహ్వాన సంఘం ఎదునెనిమిది ఉప సంఘాలను నియమించింది. అవి పెండాల్ ప్రతినిధుల శిబిరం, వంటశాల, ప్రదర్శనశాలలు మున్నగు వాటిని నిర్మించే పనులను పర్యవేక్షణ జరుపుతాయి.

దాదాపు లక్షమంది ప్రతినిధులు కూర్చొనడానికి వీలుగా పెండాలును నిర్మిస్తున్నారు.

ఉపన్యాసాలు శ్రీ మురార్జీ దెశాయ్ ఏప్రిల్ 22 వ తేదీన కాంగ్రెసు మహాసభ సందర్భంలో ఎదిహేను రోజులపాటు నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

భారతీయ పత్రికలకు రష్యా సహాయం

లోకసభలో నాన్-కమ్యూనిస్టు సభ్యుల ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 — కొన్ని భారతీయ పత్రికలకు సోవియెట్ యూనియన్ ఆర్థిక సహాయం చేస్తున్నదని, ఈ సమస్యపట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని నేడు లోకసభలో పలువురు నాన్ కమ్యూనిస్టులు ఆరోపించారు.

ఈ దేశంలో పత్రికలను తమ పలుకుబడి క్రింద వుంచుకొనడానికి విదేశాలు ఆర్థిక సహాయం చేస్తున్న పక్షంలో ఇది భారత ప్రభుత్వానికి ఆందోళనకరమైన దేనని లేదియో, సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ చెప్పారు.

ఈ విషయమై హోం మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని. దీనిపై పార్లమెంట్ ప్రస్తుత సమావేశంలోనే సమగ్రమైన ప్రకటన చేయగలమని శ్రీ గుజ్రాల్ హామీ ఇచ్చారు.

కొన్ని పత్రికలకు విదేశ సహాయం లభిస్తున్నదంటూ ఈ క్రింది సభ్యులు ఆరోపించారు.

శ్రీ యువరాజ రంజిత్ సింగ్ (బిహార్ పూర్ణలాల్, జగన్నాథరావు జోషి, నూరబ్‌ఖాన్ (జనసంఘం), నావల్ కిషోర్ శర్మ, ఎస్.పి.సి. నాయుడు (కాంగ్రెసు), సమరేగుహ (పి.ఎస్.పి.), ఆచార్యరంగా, పిలూమోడి (స్వతంత్ర).

వార్తా పత్రికలకు సోవియెట్ యూనియన్ ఆర్థిక సహాయం చేస్తున్నదన్న ఆరోపణలపై సభ దాదాపు 30 నిమిషాలు చర్చించింది.

బూటకపు వ్యవసాయ పారిశ్రామిక సంస్థనుంచి పత్రికకు పొగాకును కొనుగోలు చేయడంద్వారా తెలుగు దిన పత్రిక "విశాలాంధ్ర"కు సోవియెట్ యూనియన్ 7.5 లక్షల మేరకు ఆర్థిక సహాయం చేసినట్టు ఆ పత్రిక మాజీసంపాదకులు శ్రీ రాజగోపాలరావుచేసిన ప్రకటనను శ్రీ రంజిత్ సింగ్ నేడు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు.

అయితే శ్రీ రాజగోపాలరావు ప్రకటనను ఆ పత్రిక సంపాదకుడు ఖండించారని శ్రీ గుజ్రాల్ అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఇంతకుమించి ఎట్టి సమాచారం అందలేదని ఆయన అన్నారు.

భారతీయ పత్రికల విషయంలో సోవియెట్ యూనియన్ లోక్యం చేసుకొంటున్నదని, కొన్ని పత్రికలు వారికి అమ్ముడుపోతున్నవని పలువురు సభ్యులు ఆరోపించారు.

"పేట్రియాట్", "లింక్" పత్రికల వాటాల అమ్మకాన్ని గురించి నిర్దిష్టమైన సమాచారం అందజేయాలని శ్రీ రంజిత్ సింగ్ కోరగా, ఈ విషయాన్ని తానుఆర్థిక మంత్రిత్వశాఖకు తెలియజేయగలనని మంత్రి చెప్పారు.

"విశాలాంధ్ర"మాజీసంపాదకుడుశ్రీ రాజగోపాలరావు ఆ పత్రికకు సోవియెట్ సహాయం అందుతున్నట్టు స్వయంగా చెప్పగా, ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యగైకొనడానికి ఇంతకుమించి ఎట్టి సాక్ష్యం కావాలని శ్రీ ఎస్. వి. సి. నాయుడు ప్రశ్నించారు.

ప్రభుత్వం 'నియో-సోషలిస్టులకు" అభ్యుదయ వాదులని చెప్పుండేవారికి భయపడుతున్నదా? అని ఆయన ప్రశ్నించారు.

"రేడియో ఫీచర్ ప్రోగ్రెస్" కార్యక్రమాలకు నిరసనగా సోవియెట్ వార్తా సంస్థ "నొవా టీ"తో ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసుకొనగలదా? అని కూడా ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వం ఎవరికీ భయపడే ప్రశ్న లేదని శ్రీ గుజ్రాల్ అన్నారు. దేశ సమైక్యాన్ని పరిరక్షించడంలో తాము ఎవ్వరికీ తీసిపోమని ఆయన చెప్పారు. భారత ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలకంటె మించినదేదీ లేదని కూడా శ్రీ గుజ్రాల్ స్పష్టంచేశారు.

భారత ఎలెక్ట్రానిక్స్‌లో విడుదు దాదాపు 21 కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి జరిగినట్టు న్యూఢిల్లీ వార్త.

మురార్జీ-చంద్రశేఖర్ వివాదం వెనుక వ్యక్తిగతమైన రాజకీయాలు వున్నవా?

(నిన్నటి సంచిక తరువాయి)

కాంగ్రెసు వైఫల్యాలకు సుబ్రహ్మణ్యం కమిటీ రెండు కారణాలను చెబుతున్నది. మొదటిది— కాంగ్రెసులో వర్గ, వ్యక్తిగత రాజకీయాలు, రెండవది—కాంగ్రెసు స్వభావంలోని వైవిధ్యం. విభిన్నమైన అభిప్రాయాలు కలవారిని అదిమేసే ఇముడ్చుకొనడంవల్ల వారు కాంగ్రెసు కార్యక్రమాన్ని సాగనివ్వడంలేదు, కేంద్ర నాయకత్వంపైన, కేంద్ర ప్రభుత్వ విధానాలపైన ఇంతకంటె తీవ్రమైన విమర్శ మరేమి వుంటుంది?

కాంగ్రెసు పునరుజ్జీవనకు లోగడ వుద్దేశించబడిన దశసూత్ర ప్రణాళిక పునరుద్ధరించబడింది. దాని వెనుక రాజకీయమైన, వ్యక్తిగతమైన వుద్దేశాలు కలవు. ఒక్కమాటలో-ఈ కార్యక్రమం బాలాభ్యుదయకరమైనది. ప్రజాసామాన్యాన్ని విస్మందేహంగా ఆకర్షిస్తుంది. కాని, ఇక్కడ అసలుప్రశ్న ఏమంటే ప్రజాసామాన్యానికి అతివాదకార్యక్రమంపట్ల ఆసక్తి కలిగితే. కాంగ్రెసు కమ్యూనిస్టులలో పోటీ చేయగలదా? కాని, ప్రజలకు కమ్యూనిస్టులంటే మోజు లేదని, వారు క్రమబద్ధమైన అభివృద్ధినే వాంఛిస్తారని శ్రీ కామరాజ్ అభిప్రాయం. కాంగ్రెసు ఎలాంటి అరమరికలు లేకుండా తన వాగ్దానాలను అమలు జరిపితే ప్రజలు సంతోషిస్తారని శ్రీ కామరాజ్ వుద్దేశం.

ఈ దశసూత్ర కార్యక్రమాన్ని ఏ. ఐ. సి. సి. రెండు సంవత్సరాలక్రితం ఆమోదించింది, కాని, దానిలో ఒక్కఅంశం కూడా పూర్తిగా, చిత్తశుద్ధితో అమలుపరచబడలేదు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారం కిందగల భూసంస్కరణలను మినహాయిస్తే, ఈదశసూత్ర కార్యక్రమంలోని అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి చెందినవే. బ్యాంకుల జాతీయకరణ, ప్రివీపర్సుల రద్దు, ప్రభుత్వవాణిజ్యం— ఇలాంటి సమస్యలన్నింటిని ప్రధాని పరిష్కరించవలసిందే. చివరకి అంతరంగిక చర్చలలో వయితం ఈ దశసూత్ర కార్యక్రమంలోని ఒక్క అంశంపైనైనా ప్రధాని తన అభిప్రాయాలను వ్యక్తం చేయలేదు.

మురార్జీ—చంద్రశేఖర్ వివాదం

కాంగ్రెసు సంస్థకు రానున్న ప్రమాదం దృష్ట్యా దానిలోని వ్యక్తిగత, ముఠారాజకీయాలు సమసిపోవాలని సుబ్రహ్మణ్యం కమిటీ హెచ్చరిస్తున్నది. కాని

"ఆంధ్రజ్యోతి"
ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి

ఈ రాజకీయాలు ఎలాంటి అడ్డంకి లేకుండా సాగిపోతున్నాయి. చంద్రశేఖర్ - మురార్జీ వివాదం కేవలం వ్యక్తిగతమైన విద్వేషాలకు సంబంధించినది. ప్రధానికి సన్నిహితులైన వారి నుంచి చంద్రశేఖర్‌కు ప్రోత్సాహం లభిస్తున్నదని సాధారణంగా అందరి అభిప్రాయం. శ్రీ చంద్రశేఖర్ క్రమశిక్షణ, ఉల్లంఘించాడన్న ఆరోపణను విభేదనవళ్ళ పకారం పార్టీ జనరల్‌బాడీ పరిశీలించవలసి వుంటుంది. కాని, కాంగ్రెసు పరాజయాలతో ఆందోళనపడుతున్న అత్యధిక సంఖ్యాకులైన కాంగ్రెసు వాదులు శ్రీ చంద్రశేఖర్‌పై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని పట్టుబడుతున్నారు. కాగా, పార్టీ సర్వసభ్య సమావేశం కనక శ్రీ చంద్రశేఖర్‌ను అడిగితే ప్రధానికి సర్వసభ్య సమావేశంలో మెజారిటీ లేదన్న అభిప్రాయం కలుగుతుంది. అందువల్ల, ఈ సమస్యను తిరిగి పార్టీ కార్యవర్గం పరిశీలించాలని, తదుపరి ప్రధాని నిర్ణయానికి వదిలివేయాలని నిర్ణయించబడింది. ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌ను మందలించారని ఒక వదంతి; ఆమె శ్రీ చంద్రశేఖర్ ధైర్యాన్ని ప్రశంసించారని మరొక వదంతి.

ఏమైనా, ఈ విషయాన్ని శ్రీమతి ఇందిరా గాంధి పరిష్కరించాలన్న విషయాన్ని పార్టీ సభ్యులకు తెలియజేయవలదా?

పోతే, ఇటీవల తెలంగాణా సమస్యపై కాంగ్రెసు నాయకుల సమావేశాన్ని ప్రధాని ఏర్పాటు చేశారు. ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం కాంగ్రెసు అధ్యక్షుని బాధ్యత కాదా? కాకపోతే, ప్రధాని ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం శ్రీ నిజలింగప్పకు బాధాకరంగానే వుంది.

తెలంగాణా సమస్యను కూడా వ్యక్తిగత దృష్టినుంచే చూడడం జరుగుతున్నది. 1967లో పార్టి నాయకులుగా శ్రీమతి ఇందిర ఎన్నిక కావడంతో శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీ తొడ్పడ్డారు. అందువల్ల, ప్రజాభిప్రాయం శ్రీ బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా వున్నప్పటికీ, ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని శ్రీమతి ఇందిరాగాంధి భావించడం సహజం. కాని, ఒకవ్యక్తి ప్రయోజనం ముఖ్యమా? లేక కాంగ్రెసు సంస్థ శ్రేయస్సు ముఖ్యమా?

—శ్రీ కె. రంగస్వామి

పంజాబ్‌లో పార్టీల మార్పిడి సమస్య

కాంగ్రెస్ సభ్యుని ఆరోపణపై రాష్ట్ర విధానసభలో గందరగోళం

చండీఘర్, ఏప్రిల్ 17—తాను అకాలీ పార్టీలో చేరకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని బెదరించినట్టు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బచన్‌సింగ్ పాకా విన్న పంజాబ్ విధాన సభలో ఆరోపించినప్పుడు గందరగోళం ఏర్పడింది.

అకాలీ శాసనసభ్యుడు శ్రీ గుర్బచన్ సింగ్, అతని సోదరుడు తనను బెదిరించారని కాంగ్రెసు సభ్యుడు తెలియజేశారు. ఆరోపణను పరిశీలిస్తానని స్పీకర్ శ్రీదర్బారా సింగ్ సభ వారికి హామీ ఇచ్చారు. అయితే, పార్టీ మార్పిడి వ్యాధివల్ల జాగ్రత్తగా ఉండవలసిందని ఆయన సభ్యులను కోరారు.

కాంగ్రెస్ నుంచి చీలుబాటుకు ప్రభుత్వ అదృశ్యహస్తం ఉన్నదన్న ఆరోపణలను ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ గట్టిగా ఖండించారు.

రాష్ట్రాలకు మరింతగా కేంద్రం నిధులు

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—కేంద్రంనుంచి మరింతగా నిధులు లభ్యంకావాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్న విషయం 19, 20 తేదీలలో ఇక్కడ జరగనున్న జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో ప్రముఖంగా చర్చించడం జరుగుతుంది.

ప్లానింగ్ కమిషన్ రూపొందించిన నాలుగవ ప్రణాళికా ముసాయిదాను సమావేశం పరిశీలిస్తుంది. ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేస్తారు. ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ గాడ్గిల్ అధ్యక్షత వహిస్తారు.

ప్రణాళిక మౌలిక విందనలపై ముఖ్యమంత్రులందరూ అంగీకారం వ్యక్తం చేసినప్పటికీ, తమ రాష్ట్ర ప్రణాళికలకు ప్లానింగ్ కమిషన్ కోతయింత సంకల్పించవ పెట్టబడులవల్ల వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

మద్రాసు, ఏప్రిల్ 17— లక్షదీవులు, మినికాయ్, అమిన్‌దీవులలో పర్యటించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించారు.

తమిళనాడుకు కేంద్రం సహాయం

కరవుప్రాంతాల పర్యటనలో ప్రధాని హామీ

మదురాంతకం, ఏప్రిల్ 17—

దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనడంలో తమిళనాడు ప్రజలకు సాధ్యమైనంత వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిర నేడిక్కడ అన్నారు.

సుమిళాంమైన మదురాంతకం సరస్సు ఒడ్డున జరిగిన ఒక సభలో ఆమె ప్రసంగించారు.

చర్చితలో మదురాంతకం సరస్సు ఎండిపోయినట్టు తెలియదు. అయితే నైఋతి ఋతు పవనాలు ఈశాన్య పవనాలు ఈసారి విఫలమైనందువల్ల సరస్సు నీరు లేక పూర్తిగా ఎండిపోయింది.

మామూలుగా ఈ సరస్సు మదురాంతకం తాలూకాలోని తొమ్మిది గ్రామాలకు నీటిని సప్లయి చేస్తుంది. 27 వందల ఎకరాలకు సేద్యపు నీరు అందజేస్తుంది.

దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించే నిమిత్తం ప్రధాని నేటి ఉదయం మద్రాసుకు వచ్చారు. అక్కడనుంచి యాత్రై మైళ్ళలో వున్న మదురాంతకానికి కారులో వచ్చారు.

మార్గమధ్యంలో దుర్భిక్షం తెచ్చిపెట్టిన అనర్థదాయక పరిస్థితిని గమనించారు.

అక్కడక్కడ వర్షపు నీరు కూడా కన్పించాయి. ఆ ప్రాంతాలలో పంపుసెట్టుల సహాయంతో బావులక్రింద సేద్యం జరుగుతున్నది. చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయి వీడువారినవి అక్కడక్కడవర్షపు నీటి పొలాలు ఎడారులలో నీటి చలమలవలె వున్నాయి.

తమిళనాడు దుర్భిక్ష పరిస్థితులు గురించి ఇదివరకే పార్లమెంటు సభ్యులు, రాజకీయ నాయకులు తెలియజేశారని, అయితే రాష్ట్రంలోని పరిస్థితులను స్వయంగా చూచి దాపులకు సానుభూతి చూపదలచినట్టు ప్రధాని పేర్కొన్నారు.

దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనడానికి రాష్ట్ర అవసరాలను నివేదిస్తూ ప్రభుత్వం ప్రధానికి మెమోరాండం సమర్పించిందని శ్రీ కరుణానిధి తెలియజేశారు.

మదురాంతకంనుంచి ప్రధాని దక్షిణ ఆర్కాట్ జిల్లాలోని సారామ్ వెళ్ళారు. మధ్యాహ్నం భోజనం అయిన తరువాత వర్షాభావ పరిస్థితులలో దెబ్బతిన్న గ్రామాలు, చెరువులను ప్రధాని పరిశీలించి సాయంత్రానికి మద్రాసు చేరుతారు.

కాంగ్రెసు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన తరువాత రాత్రికే ఢిల్లీ వెడతారు.

అరరోజుల నుంచి సమ్మె చేస్తున్న కాలికట్ మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి కరవు భత్యం ఇస్తామని కార్పొరేషన్ అధికారులు ప్రకటించగా 16వ తేదీన సమ్మెను విరమించినట్టు కాలికట్ వార్త.

లడఖ్‌కు పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

ప్రభుత్వానికి స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి సూచన

లడఖ్, ఏప్రిల్ 17— లడఖ్ ప్రాంతం ప్రజల సమస్యలను పరిశీలించడానికి పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి వర్గాన్ని పంపే విషయమై పరిశీలించవలసిందిగా లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రభుత్వాన్ని కోరారు.

ఆ ప్రాంతానికి పార్లమెంటరీ బృందాన్ని పంపవలసిందిగా లడఖ్ అధ్యక్షుడు శ్రీ కుషక్ బకూలా చేసిన సూచన పరిశీలనదగినదని ఆయన అన్నారు.

ఏ సభ్యుడైనా తెలంగాణాను సందర్శించవచ్చు కాని, లడఖ్‌వంటి ప్రాంతానికి ప్రభుత్వ సహాయం లేకుండా వెళ్ళడం సాధ్యపడదని శ్రీ రెడ్డి చెప్పారు.

లడఖ్ ప్రాంతం సందర్శించాలనుకుంటున్న సభ్యులకు తగు సౌకర్యాలు కల్పించవలసిందిగా ప్రభుత్వానికి స్పీకర్ సూచించారు.

లోలో ఇటీవల జరిగిన సంఘటనదృష్ట్యా ఆ ప్రాంతానికి కేంద్ర రిజర్వ్‌పోలీసులను పంపాలనిసూచిస్తూ శ్రీ ఎం. ఎల్. సోంధీ, మరి నల్గురు ప్రతిపాదించిన సావధానతీర్మానంపై ప్రశ్నల అనంతరం శ్రీ సంజీవరెడ్డి పై సూచన చేశారు.

డాక్టర్ డి.ఎస్. రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 17—ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి అయిదు వారాలపాటు సెలవులో వున్న మీదట తిరిగి హైదరాబాద్ వచ్చారు. ఆయన ఏప్రిల్ 21వ తేదీన తన పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

డాక్టర్ రెడ్డి తన సెలవుకాలంలో ఢిల్లీలో జరిగిన యూనివర్శిటీ (గ్రాంట్స్) కమిషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో అణుశాస్త్ర కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనకు తుదిరూపమివ్వడానికి ఆయన అణుశక్తి కమిషన్ అధికారులతో కూడా సంప్రతింపులు జరిపారు.

హరిజన సంక్షేమ పథకాల పరిశీలనకు లెజిస్లేచర్ కమిటీలు

రాష్ట్రాలకు కేంద్ర మంత్రి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— లోకసభలో సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ బడ్జెట్‌పై జరిగిన చర్చకు విన్న మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ సమాధానమిస్తూ హరిజనులకు భూపంపిణీ కల్పించడంలో కేంద్రం చేయగలిగినది ఏమీ లేదన్నారు. అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయమని. రాష్ట్రాలకు అధికారం గల అంశాలపై కేంద్రం ఆదేశాలు పంపజాలదని ఆయన స్పష్టంచేశారు.

షెడ్యూల్డు జాతులకు ఏర్పాటుచేసిన పార్లమెంటరీ కమిటీ పద్ధతిలో హరిజనుల సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించడానికి లెజిస్లేచర్ కమిటీలను నియమించాలని ఆయన రాష్ట్రాలకు సూచించారు. భూ పంపిణీ సమస్యను అట్టి కమిటీలద్వారా పరిష్కరించు కొనవచ్చునని ఆయన సలహా విచ్చారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థను కంపెనీల చట్టంకింద రిజిస్టరు చేయడంపై వచ్చిన విమర్శలను ప్రస్తావిస్తూ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫారసుల ననుసరించి ఇట్టివర్య తీసికొన్నట్టు శ్రీ మీనన్ ప్రకటించారు.

అంతకుముందు దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా చర్చలో జోక్యం కలుగజేసికొని మాట్లాడుతూ, పారిశుద్ధ్యపు కార్మికులు కాకుండా షెడ్యూల్డు తరగతుల నుంచి కేంద్ర ప్రభుత్వోద్యోగులుగా నియమితులైనవారి సంఖ్య 1968 నాటికి మూడు లక్షలకు పైగా పెరిగినట్టు తెలియజేశారు.

షెడ్యూల్డు తరగతులకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాల పరిశీలనా వారి సంఖ్య మరింతగా పెరగగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు

రెండువేల కుటుంబాలకు దండకారణ్యంలో పునరావాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— తూర్పు పాకిస్తాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన మరి రెండువేల కాందిశీకుల కుటుంబాలకు ప్రస్తుత అర్థిక సంవత్సర కాలంలో దండకారణ్యంలో పునరావాసం కల్పిస్తారు.

ఇంతవరకు 12007 వ్యవసాయ కుటుంబాలలో సుమారు 12015 కాందిశీకుల కుటుంబాలను దండకారణ్యంలో పునరావాసం కల్పించడం జరిగింది.

పార్టీలలోని వ్యక్తులు

కాంగ్రెసు కొత్త కార్యదర్శి

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య

కాంగ్రెసు కొత్త కార్యదర్శిగా నియమించబడిన శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ పదవిని నిర్వహించిన ఆంధ్రులలో మూడవవారు. మిగిలిన ఇద్దరు శ్రీయుతులు కళా వెంకట్రావు, అల్లూరి సత్యనారాయణరాజు.

శ్రీ వెంకటసుబ్బయ్యగారు కర్నూలుజిల్లాకు చెందినవారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనే నిమిత్తం అయిన చదువుకు స్వస్తి చెప్పారు. కర్నూలు జిల్లా బనగానపల్లిలో నవాబ్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రజోద్యమంలో ఆయన పాల్గొన్నారు. రాయలసీమలోని రైతాంగ ఉద్యమంతో కూడా ఆయనకు సన్నిహితసంబంధం కలదు. అప్పట్లో మద్రాసురాష్ట్రంలో విలీనమైన నాలుగు స్వదేశ సంస్థానాల తరపున ఆయన మద్రాసు అసెంబ్లీకి 1949 లో ఎన్నికై 1952 వరకు ఎమ్.ఎల్.ఎ. గా వున్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య 1953 లో కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగాను, ఆ తర్వాత ఏ.ఐ.సి.సి కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు. 1957 లో ఆయన లోకసభకు ఎన్నిక అయి, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ సభలో ప్రముఖ సభ్యుడుగా వుంటున్నారు. లోకసభ కార్యకలాపాలలో ఆయన చురుకుగా పాల్గొంటూ వుంటారు. ఇటీవల లోకసభలో ప్రభుత్వ విధానాన్ని ఆయన తీవ్రంగా విమర్శించి, తన స్వతంత్ర వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. ఆయన రెండుసార్లు లోకసభ అందనాల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైనారు. కాంగ్రెసు పార్లమెంటరీ కార్యదర్శిగా కూడా రెండుసార్లు ఎన్నికైనారు.

కాంగ్రెసులో ఎన్ని వర్గాలున్నా, ఆయన అందరితో కలిసి మెలిసి తిరుగుతూ అందరి గౌరవాభిమానాలను చూరగొన్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య కొంతకాలం కేంద్ర గిడ్డంగుల సంస్థ ఉపాధ్యక్షులుగా కూడా పనిచేశారు. కర్నూలుజిల్లాలోని కొన్ని సహకార సంస్థలతో ఆయనకు సన్నిహిత సంబంధం కలదు. ఇంకా సాహిత్యమన్నా, లఘు పరిశ్రమలన్నా, సంగీతమన్నా శ్రీ వెంకటసుబ్బయ్యకు ఆసక్తి. ఆయన తెలుగులో "మన రాజ్యాంగం" అన్న పుస్తకాన్ని రచించారు.

శ్రీ వెంకటసుబ్బయ్య వయస్సు 47 సంవత్సరాలు.

—టి

జనవాక్యం

మెట్రిక్యులేషన్ ఇంగ్లీషు II పేపరు

ఈ సంవత్సరం జరిగిన మెట్రిక్యులేషన్

భద్రాచలానికి భూగర్భ శాస్త్రజ్ఞుల పయనం

భూకంపం ప్రధాన కేంద్రం నిర్ధారిస్తారని పరిశోధనా సంస్థ అధికారి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 17—

ఇటీవల వాటిల్లిన భూకంపం తాలూకు ప్రధాన కేంద్రాన్ని తెలుసుకొనడానికి, వాటిల్లిన నష్టాలను అంచనా వేయడానికి, ప్రకంపనలకు దెబ్బతిన్న భద్రాచలం ప్రాంతానికి భూగర్భ శాస్త్రజ్ఞుల బృందం ఒకటి వెళ్ళిందని భారత భూగర్భ పరిశోధనా సంస్థ డిప్యూటి డైరెక్టర్ జనరల్ శ్రీ కరుణాకరన్ నే డిక్కడ తెలియజేశారు.

వాటిల్లగల భూకంపాల గురించి, భవిష్యత్తులో ఆ ప్రాంతాలలో రూపొందగల పరిణామాలకు హెచ్చరిక చేయడానికి, నిర్మాణం విషయంలో అధికారులు ముందు జాగ్రత్తలు తీసికొనడానికి ఇటి పరిశీలనలు చాల అవసరమని అయన వివరించారు.

భూకంపం వాటిల్లిన ఈ ప్రాంతం భూమండలంలో కల్లా అత్యంత పటిష్టమైన, స్థిరమైన భాగమని, భూమిలో కలిగే సంచలనానికి చాలవరకు లొంగేదికాదని శ్రీ కరుణాకరన్ పేర్కొన్నారు. అయితే, బలహీనంగావున్న ప్రాంత మైదానాలలో కలిగే కదలికలవల్ల అప్పుడప్పుడు భూకంపాలు వస్తూవుంటాయని వివరించారు.

పూల్పల్లి నిందితులకు 30 వరకు రిమాండు

కుమారి అజిత బెయిల్‌పై విడుదల

కలకత్తా ఏప్రిల్ 17— తెల్లచేరి, పూల్పల్లి పోలీసు స్టేషన్లపై దాడి జరిపినట్లు ఆరోపించబడిన కుమారి— నారాయణన్, తదితర ఉద్యోగులు రిమాండును ఈ నెల 30 వరకు జిల్లా మేజస్ట్రేట్ శ్రీ కె. రామకృష్ణన్ నాయర్ పొడిగించాడు.

కేసు నిన్న కోర్టు విచారణ వచ్చింది.

కె. పి. నారాయణన్, శంకరన్‌లు మినహా మిగిలిన వారందరు జిల్లా మేజస్ట్రేట్ ఎదుట హాజరైనారు. వారిద్దరు చికిత్స పొందుతున్నారు. వీరిద్దరు తరపున దాఖలు చేసిన బెయిలు దరఖాస్తును త్రోసిపుచ్చారు.

కుమారి నారాయణన్ కుమార్తె అజితను నిన్న బెయిలుపై విడుదలచేశారు. ఆమెకు కేరళ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

శ్రీ నారాయణన్ ప్రకటన

తొమ్మిదవ తేదీన కన్ననూర్ సెంట్రల్ జైలు అధికారులు తనను, తనతోబాటు 18 మందిని ఎటి రెచ్చగొట్టే చర్య జరుపక ముందే హింసించినట్లు జిల్లా మేజస్ట్రేట్‌కు తెలియజేశారు.

కోర్టులో కుమారి నారాయణ్ ఒక ప్రకటన చేస్తూ తొమ్మిదవ తేదీ ఉదయం మేమాదు అయిదున్నరకు కన్ననూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ నాయకత్వంలో సుమారు ఆరుగురు తామున్న జైలుఖానాలకి వచ్చి హింసించారని, మమను దారా చితుకకొట్టారని, కె. పి. నారాయణన్, శంకరన్‌లను అస్పత్రిలో చేర్చవలసి వచ్చిందని పేర్కొన్నాడు.

నారాయణన్ కోర్టులో బొక్కా తీసినేసి దెబ్బల గురులను చూపించాడు. ఇలాగే మరో నిందితుడు శ్రీ అన్నూ కూడా చూపించాడు.

రాష్ట్రపతి నీఫా పర్యటన

షిలాంగ్, ఏప్రిల్ 17— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అస్సాం నాగభూమి నీఫా ప్రాంతాలలో అయిదు రోజుల పర్యటన నిమిత్తం ఏప్రిల్ 21 వ తేదీన తేజ్‌పూర్ వెళతారు.

రాష్ట్రపతి పర్యటన కార్యక్రమం ప్రకారం ఆయన ఏప్రిల్ 24 వ తేదీవరకు నీఫా నాగభూమి ప్రాంతాలను, తొర్రాడీను సందర్శిస్తారు. ఆయన ఏప్రిల్ 21 వ తేదీ, గౌహతిని సందర్శించి, తిరిగి ఢిల్లీ వెళతారు.

బనస్కాంత్ ఉప ఎన్నికలో తీవ్ర పోటీ

పటన్‌పూర్, ఏప్రిల్ 17— బనస్కాంత్ నియోజకవర్గంనుంచి లోకసభకు జరిగే ఉప ఎన్నికలో తీవ్రమైన పోటీ వుండవచ్చునని భావిస్తున్నారు.

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఎస్. కె. పాటిల్, స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా బొంబాయికి చెందిన పారిశ్రామిక వేత్త మనూభాయ్ పోటీ చేస్తున్నారు. కడచిన ఎన్నికలలో శ్రీ మనూభాయ్ ఈ నియోజకవర్గంలో గెలుపొందారు. అయితే సుప్రీం కోర్టు ఎన్నిక చెల్లనేరదని తీర్పు నిచ్చింది.

అతివాద పార్టీలు హిమత్‌సింహజీని సమర్థిస్తున్నాయి.

శ్రీ పాటిల్ విజయానికి కాంగ్రెసు తీవ్రకృషిని ప్రారంభించింది. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ ఇప్పటికే తప్పదే ఈ నియోజకవర్గం సందర్శించారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పీజూభాయ్ షా అక్కడ కొంతకాలంగా వుంటున్నారు.

స్వతంత్రపార్టీకి చెందిన ప్రముఖులు కూడా అప్పుడే ప్రచారానికి వస్తున్నారు. ఎ. ఐ. సి. సి. అనంతరం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఈ నియోజకవర్గం సందర్శిస్తారు.

కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ రామ్ సుభగ్‌సింగ్ రెండు రోజులు పర్యటిస్తారు.

గుజరాత్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జైదీప్ సింహజీ స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు. అనధికార సంస్థలద్వారా తరచు దుర్భిక్షానికి గురి అవుతున్న ఈ నియోజకవర్గం ప్రజలకు సహాయం చేయగలమని కాంగ్రెసు, స్వతంత్రపార్టి అభ్యర్థులు హామీనిస్తున్నారు. కాంగ్రెసు తరపున అప్పుడే కొంత సహాయ కార్యక్రమం ప్రారంభమయింది.

అయితే స్వతంత్ర పార్టీ ఇంతకు పూర్వమే రంగంలో వుంది. ఆ ప్రాంతంలో సిమెంటు ఫ్యాక్టరీ స్థాపించగలమని, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగలమని స్వతంత్ర పార్టీ హామీనిస్తున్నది. సహాయ కార్యక్రమాలను కూడా ప్రారంభించారు.

జమ్మూ, ఏప్రిల్ 17— షేక్ అబ్దుల్లా చరణంతో కాశ్మీర్ ముస్లిములు పడిగి పేనారి పోతున్నారని కాశ్మీర్ జనసంఘం ఉపాధ్యక్షులు శ్రీ రిషి కుమార్ కౌషల్ అన్నాడు.

తమ నాయకత్వాన్ని పరిపుష్టం చేసుకొనడానికి షేక్ అబ్దుల్లా, మీర్జా అఫజల్ బేగ్‌లు ప్రయత్నిస్తున్నట్టు కాశ్మీర్ ముస్లిములు అభిప్రాయపడుతున్నారని అయన అన్నారు.

మాజీ సైనిక కుటుంబాల సంక్షేమం

రక్షణ మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— మాజీ సైనికుల కుటుంబాలు, వితంతువులైన వారి అక్షరాల సంక్షేమానికి కృషి చేయడం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పరమ కర్తవ్యమని నే డిక్కడ రక్షణ మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

మాజీ సైనికుల సమితి నాల్గవ వార్షిక సాధారణ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, మాజీ సైనికుల పునరావాస కల్పనను ఒక సమస్యగా కాక, పవిత్ర కర్తవ్యంగా భావించాలని రక్షణమంత్రి ఉద్బోధించారు.

ప్రయివేట్, పబ్లిక్‌రంగం సంస్థలలో మాజీ సైనికులకు ఉద్యోగాలను కల్పించడానికి ప్రభుత్వం సకల చర్యలను తీసుకొనగలదని శ్రీ స్వర్ణ్‌సింగ్ హామీనిచ్చాడు.

మాజీ సైనికుల సమితి అధ్యక్షుడు జనరల్ ఎం. కరియప్ప స్వాగతోపన్యాసమిస్తూ రాజ్యసభకు ఒక మాజీ సైనికుని నామినేట్ చేయవలసిందిగా కేంద్రానికి సద్బుద్ధిప్రసాదించాలని రక్షణమంత్రిని కోరారు.

రాష్ట్ర శాసనసభలలో కనీసం ఒక మాజీ సైనికోద్యోగికి స్థానం కల్పించవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని కూడా అయన విజ్ఞప్తి చేశారు.

మాజీ సైనికుల సమస్యలను పరిశీలించడానికి త్రివిధ దళాలనుంచి రిటైరై ఉన్నతాధికారులతో ఒక కమిటీని, ప్రత్యేకంగా ఒక పే కమిషన్‌ను నియమించాలని జనరల్ కరియప్ప కోరాడు.

భారతీయ దళసంచిత నిధుల సంఘం అధ్యక్షులు శ్రీ బి ఎస్ జోషీ పరిశీలనకు తొడ్పడడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటుచేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్టు బొంబాయి వార్త.

కాలజ్ఞాన తత్వాలు — 6

"అన్ని యింపులలో ఏ యింపు గొప్ప, బ్రహ్మంగారూ ?"
"అన్ని యింపులలో బుకాయింపు గొప్ప, సిద్ధయ్యగారూ !"

తెలంగాణా ఉద్యమం నిర్వహించే నాయకులు

ముఖ్యమంత్రి ప్రకటనపై ప్రజాసమితి విస్మయం

బాధ్యతారహితమైన ఆరోపణగా విమర్శ

("ఆంధ్రజ్యోతి" వితరిణి) హైదరాబాద్, ఏప్రిల్ 15—

ముఖ్యమంత్రి రైల్వే వారోత్సవ సమావేశంలోచేసిన ప్రసంగం పట్ల తెలంగాణా ప్రజాసమితి నేడు విస్మయం ప్రకటించింది. ఉద్యమం వెనుకవున్నవారిని బహిరంగంగా రావాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో పేర్కొన్నారని, ఇది అయన ఊహఅని, ప్రస్తుతం ఉద్యమం నిర్వహించేవారికి అవమానకరమని సమితి పేర్కొన్నది.

తెలంగాణా ప్రజాసమితి కార్యవరణ సంఘం సభ్యుడు శ్రీ సి. మాణిక్‌రావు, హైదరాబాద్‌శాఖ ప్రజాసమితి కార్యకర్తలు శ్రీ సి. ఎల్లన్న, శ్రీ ఎస్. ఎ. పిసోల్కర్ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విమర్శించారు.

మొత్తం తెలంగాణాలో ఉద్యమం జరవలసిందిగా ఎవరూ ఆదేశించడాలరని వారు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పాహానించి బహిరంగంగా వచ్చి సభలో ప్రసంగించవలసిందని వారు సవాలు చేశారు. అప్పుడు తెలంగాణా ప్రజల మనోభావాలు, ప్రత్యేక రాష్ట్రంపట్ల వారి ఆసక్తి వెల్లడి కాగలవని వారు అన్నారు. బాధ్యతగలవారు ఎవరూ ఇటి ప్రకటన చేయరని, దురదృష్టవశాత్తు రాష్ట్ర నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి ప్రజలను కష్టంపైపుకు నడుపుతున్నారని వారు ఆరోపించారు.

ముఖ్యమంత్రికి వివేకోదయం కావాలని వారు అన్నారు.

నిన్న రాత్రి గొరిగడారో పోలీసులు అత్యాచారాలు జరిపినట్టు వారు ఆరోపించారు.

జలియన్ వాలాబాగ్ మృతవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంలో అమృతసర్‌లో ఏర్పాటుచేసిన చిత్రప్రదర్శనను ప్రధాని ఇందిరా గాంధి, కేంద్రమంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ పరిశీలిస్తున్న దృశ్యం

షెడ్యూల్ కులాలకు పార్లమెంటు, అసెంబ్లీ సీట్ల రిజర్వేషన్

మరోపదేళ్ళపాటు పొడిగింపుకు కేంద్రం సుముఖత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలలోను షెడ్యూల్ కులాలకు, తెగలస్థానాల రిజర్వేషన్ విధానం మరొక పది సంవత్సరాలపాటు కొనసాగించడం పట్ల కేంద్ర మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల కమిటీ సమావేశంలో సుముఖత వ్యక్తమయింది.

ప్రస్తుతంవున్న రిజర్వేషన్ కాలపరిమితి 1970 జనవరి 26 వ తేదీతో అంతమవుతుంది. ఈ విషయంలో నిర్ణయం గైకొని చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌కు ముందుగా తెలియజేయవి వక్షంలో రిజర్వ్డ్ నియోజకవర్గాల ప్రాతిపదికపై ఉప ఎన్నికలు జరపడం సాధ్యపడదు.

రిజర్వేషన్ పొడిగించే సమస్యను కేంద్రమంత్రివర్గం త్వరలో పరిశీలిస్తుంది. కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తరువాత రాష్ట్రాంగ సవరణకు చర్యలు గైకొనడం జరగగలదు.

1960 జనవరి 26వ తేదీతో రిజర్వేషన్‌లు అంతం కావాలని రాష్ట్రాంగంలో నిర్దేశించారు. అయితే అప్పటినుంచి పదేళ్ళపాటు పొడిగించారు.

ఉత్తమ నటుడుగా క్లిఫ్ రాబర్టన్‌కు ఆస్కార్ అవార్డు

ఉత్తమనటి అవార్డు ఇరువురు తారలకు ప్రదానం

హాలీవుడ్, ఏప్రిల్ 17— క్లిఫ్ రాబర్టన్ ఉత్తమ నటుడుగా ఆస్కార్ అవార్డు పొందాడు.

"దార్లే" చిత్రంలో అయన ప్రదర్శించిన నటనకు ఈ బహుమతి లభించింది.

మెదడు చికిత్సపొంది మేధావిగా మారిన ఒక యువకునికథ "దార్లే"

"పి. టి. ఐ" చిత్రంలో నాయకుని పాత్రకు ఎన్నికయినప్పటి నుంచి రాబర్టన్ చలనచిత్ర రంగంలో అమిత ఖ్యాతిని సంపాదించాడు.

మొదటిసారిగా అయన ఆస్కార్ అవార్డును స్వీకరించాడు.

ఉత్తమ నటీమణులుగా కేథరిన్ హెప్‌బర్న్, బార్బారా స్ట్రీసాండ్ ఆస్కార్‌ను పంచుకున్నారు.

"ది లయన్ ఇన్ వింటర్" చిత్రంలో నటనకు హెప్‌బర్న్, "ఫన్నీ గర్ల్" చిత్రంలో ప్రదర్శించిన నటనకు స్ట్రీసాండ్‌కు అవార్డు లభించింది.

ఆస్కార్ చరిత్రలో ఉత్తమ నటి బహుమతిని ఇరువురు పంచుకొనడం ఇదే ప్రథమం.

కలకత్తాలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పరిస్థితి

ముఖ్యమంత్రితో చర్చించాలని అంతరంగిక వ్యవహారాల కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— కలకత్తాలోని కేంద్ర ప్రభుత్వం సంస్థలలో కార్మికుల అశాంతి పరిస్థితిని కేంద్ర మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల కమిటీ నిన్న సమీక్షించింది.

అలజడికి కారణమైన శక్తులపై రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు గైకొనకపోవడం దృష్ట్యా అశాంతి ఏర్పడుతున్నదని కమిటీ అభిప్రాయపడింది.

బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ఢిల్లీ వచ్చినపుడు ఈ సమస్యను అయనతో చర్చించాలని నిర్ణయించారు.

ఆకాశవాణి కలకత్తా కేంద్రం సలహా సంఘం

కేంద్ర వైఖరిపై బెంగాల్ మంత్రి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— ఆకాశవాణి కలకత్తా కేంద్రం కార్యక్రమాల సలహా సంఘం ఏర్పాటు చేసిన తీరువల్ల పశ్చిమ బెంగాల్ సమాచారశాఖ మంత్రి శ్రీ జ్యోతి భట్టాచార్య తమ అసంతృప్తిని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించకుండా సలహా సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు తాను కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్టు అయన తెలిపాడు.

అయితే ఈ విషయం ప్రస్తుతం పరిశీలిస్తున్నామని తుది నిర్ణయం గైకొనలేదని కేంద్ర మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పశ్చిమ బెంగాల్ సమాచార శాఖ మంత్రికి తెలిపాడు.

ఇండియా సాయుధ బలాల శక్తి స్తోమతులు

రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— ఇతర దేశాలతో పోల్చితే ఇండియా రక్షణ వ్యయంకింద స్వల్పంగా ఖర్చుచేస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో పేర్కొన్నారు.

జాతీయ ఉత్పత్తిలో నూటికి 3.46 వంతులు మాత్రమే ఇండియా రక్షణకు వ్యయపరుస్తున్నదని అయన అన్నారు.

దేశంలో రెండువైపులనుంచి ఎదుర్కొనవలసివస్తున్న ప్రమాదందృష్ట్యా రక్షణ అవసరాలను కేంద్ర ఆర్థిక శాఖ గుర్తించిందని అయన అన్నారు.

సాయుధ బలాల శక్తిసామర్థ్యాలు 1962తో పోల్చితే ఎంత మెరుగుపడినవని, ఆధునిక అయుధాలను ప్రవేశపెట్టడం జరిగిందని రక్షణమంత్రి వివరించారు. విమాన దళం ఎదురుదాడిచేసే శక్తికూడా పెరిగిందని, నౌకాదళం మరింతగా పటిష్టంచేయడం జరిగిందని అయన అన్నారు.

ఉజ్బెకిస్తాన్ ఛైర్మన్ ఢిల్లీ సందర్శన

ప్రధాని గాంధితో సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్ ఛైర్మన్ కుర్బనోవ్ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సంప్రతింపులు జరిపారు.

ఉజ్బెక్ ఛైర్మన్ నిన్నఇక్కడకు వచ్చారు.

రిపబ్లిక్ నాయకులకుభారతాంతర్జాతీయ అయన ప్రధానికి అందజేశారు.

సూయెజ్ కాల్వవద్ద తిరిగి కాల్పులు

టెల్‌అవీవ్, ఏప్రిల్ 17— ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ సూయెజ్ ప్రాంతంలో వర్యటిస్తుండగా సూయెజ్ కాల్వ తూర్పు ఒడ్డుపై ఇజ్రాయెల్ శిబిరాలు కాల్పులు జరిపినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

సినాయ్ ప్రాంతంలో శ్రీమతి గోల్డామీర్ రక్షణమంత్రి మోషే దయన్‌లు పర్యటిస్తున్నారు.

ఈజిప్టు శతఘ్నిదళాలు భారత కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 2—10 గంటలనుంచి దాదాపు రెండు గంటలపాటు కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ సైనికాధికారి పేర్కొన్నాడు.

అయితే ఇజ్రాయెల్ సేనలు ఎదురు కాల్పులు జరిపాయని, అరబ్ రిపబ్లిక్ పేర్కొన్నట్టు ఇజ్రాయెల్‌కు ఎట్టి నష్టం నాటిల్ల లేదని అయన చెప్పారు.

కలకత్తా, ఏప్రిల్ 17— భవిష్యత్తులో అవసరమైతే అనేక పర్యాయాలు బెంగాల్ బంద్‌కు విజ్ఞప్తు చేయగలమని పశ్చిమ బెంగాల్ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి, రాష్ట్రీయ సంగ్రామ సమితి కన్వీనర్ శ్రీ జతీన్ చక్రవర్తి నిన్న హెచ్చరించారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ చవన్ బెదిరింపులకు తలవంచడమనే సమస్య లేదని అయన పేర్కొన్నారు.

ఉత్తర కొరియా ఆరోపణలను ఖండిస్తూ అమెరికా ప్రకటన

గూఢచారి విమానం వారి గగనపరిధిని అతిక్రమించలేదని వాషింగ్టన్ స్పష్టీకరణ

జపాన్ సముద్రంలో రెండు శిథిలాలు దొరికినవట

టోక్యో, ఏప్రిల్ 17—

ఉత్తర కొరియా కూల్చివేసినట్టు చెప్పబడుతున్న అమెరికన్ గూఢచారి విమానం ఉత్తర కొరియా గగనపరిధిని అతిక్రమించలేదని వాషింగ్టన్ నిన్న స్పష్టంచేసింది.

అమెరికా దౌత్యోద్యోగి డేవిడ్ ఎల్. అస్బర్న్ నిన్న జపాన్ విదేశాంగ మంత్రి కిషి అయిషిని కలుసుకొని అమెరికన్ విమానం తమ గగన పరిధిని అతిక్రమించిందని అయన అన్నారు.

ఉత్తర కొరియా ప్రకటనను ఖండించినట్టు ఉత్తర కొరియా వాషింగ్టన్‌నుంచి తనకు అదేశాలు వచ్చినట్టు తెలియజేశారు.

ఉత్తర కొరియా తీరానికి 40 మైళ్ళ లోపుగా ఆ విమానం వెళ్ళినట్టు ఎట్టిసాక్ష్యం లేదని వాషింగన్ పేర్కొన్నది. న్యాయ విరుద్ధంగా ఉత్తర కొరియా ఆ విమానాన్ని కూల్చివేసినదని అమెరికా స్పష్టంచేసింది.

ఇది ఇలా వుండగా ఆ విమానం బయలుదేరిన అట్సుగి వైమానిక స్థావరానికి అసలు విషయాలను తెలుసుకొనడానికి ఒక బృందాన్ని పంపాలని టోకియోలోని అమెరికా దౌత్య కార్యాలయం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

కూలిపోయిన ఇసి—121 కమాండింగ్ ఆఫీసర్ పేరు లెఫ్టినెంట్ కమాండర్ హేమ్స్ హెచ్. ఓవర్‌స్ట్రీట్ అని గుర్తించారు.

అమెరికా గూఢచారి విమానం ఉత్తర కొరియా గగన పరిధిని అతిక్రమించినదన్న వార్తలను జపాన్ విశ్వసించడంలేదని జపాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పాడు.

జపాన్ సముద్రంలో విమాన శిథిలాలు

అమెరికా విమానాన్ని ఉత్తర కొరియా కూల్చివేసినట్టు చెప్పబడుతున్న ప్రాంతంలో విమానం శిథిలాలను అమెరికన్ డిస్ట్రాయర్ నౌక కనుగొన్నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ నిన్న తెలియజేసింది.

పారాచ్యూట్‌ముక్క కూడా ఒకటి డిస్ట్రాయర్ నౌక దక్కక దొరికినట్టు వివరించాడు. అయితే ఆ విమానం సిబ్బందిలో ఎవరైనా సురక్షితంగా వున్నదీ లేదీదీ ఇంకా తెలియరాలేదు.

అమెరికా జాతీయ భద్రతామండలి నిన్న సమావేశమై ఈ విమానం ఉదంతాన్ని గురించి చర్చించింది.

విమాన సిబ్బంది కోసం గాలింపులో సహకరించడవలసిందిగా చేసిన విజ్ఞప్తిని సోవియెట్ యూనియన్ మన్నించినందువల్ల కమ్యూనిస్టులతో ప్రతిఘటనను విరాలించాలని నిక్సన్ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

అమెరికా గూఢచారి విమానాన్ని కూల్చివేసినందుకు ఉత్తరకొరియాపై ప్రతీకార చర్య గైకొనాలని డెమొక్రాటిక్ సభ్యుడు మెండెర్ రివర్స్ కోరాడు. ఉత్తర కొరియాపై ఏకస్థావరాన్నిధ్వంసంచేయాలని అయన సూచించారు.

సోవియెట్ నౌకల సహాయం

ఇసి — 121 విమానం సిబ్బంది గాలింపులో రష్యా నౌకలుకూడాపాల్గొంటున్నవని అమెరికా రక్షణ శాఖ తెలియజేసింది. రెండు రష్యన్ యుద్ధ నౌకలు అమెరికా నౌకలతో కలసి ఆ విమానం శిథిలాలకోసం గాలిస్తున్నవి.

దూరప్రాచ్యంలో ఉద్రిక్తత

టోక్యో, ఏప్రిల్ 17— అమెరికన్ గూఢచారి విమానాన్ని ఉత్తర కొరియా కూల్చివేయడంవల్ల దూరప్రాచ్యంలో ఉద్రిక్తత మరింత పెరగగలదని జపాన్ విదేశాంగ మంత్రి కిషిఅయిషి నిన్న హెచ్చరించారు.

ఉత్తర కొరియా గగన పరిధిని అమెరికన్ విమానం అతిక్రమించినప్పటికీ, దానిలో ఆయుధాలు లేనందువల్ల దాన్ని కూల్చివేయడం మితిమీరి వ్యవహరించడమే కాగలదని అయన అన్నారు.

ఈ విషయంలో పూర్తి వివరాలను తెలుసుకొనడం అవసరమని అయన స్పష్టం చేశారు.

పూరీ శంకరాచార్యపై చర్య

ప్రధానికి 30 మంది ఎం. పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— అన్ని పార్టీలకు చెందిన 30 మంది షెడ్యూల్డ్ కులాల పార్లమెంటు సభ్యులు పూరీ శంకరాచార్యపై చర్య గైకొనాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ విషయంలో ప్రధానిని కలుసుకొని అభ్యర్థించాలని కూడా పార్లమెంటు సభ్యులు నిర్ణయం గైకొన్నారు.

పీహారీ ప్రభుత్వం పూరీ శంకరాచార్యపై చర్య గైకొనడంలో విఫలమయిందని, అదే విధంగా పూరీ శంకరాచార్య న్యూఢిల్లీ వచ్చినప్పటికి కేంద్రం చర్యగైకొనలేదని 30 మంది పార్లమెంటు సభ్యులు అరోపించారు.

కేరళ కల్లు గీత కార్మికుల సంక్షేమనిధి బిల్లుకు రాష్ట్రపతి అమోద ముద్ర లభించినట్టు న్యూఢిల్లీ వార్త.

ఎమ్‌కో ఫ్యాన్‌లతో చల్లని, హాయినిగొలిపే గాలిని పొందండి



పత్రముల కోసం వీరిని కలుసుకోండి:: మర్రే & కంపెనీ
వీరికి ఏకైక అమ్మకపు ఏజంట్లు: ఎమ్‌కో ఎలెక్ట్రాప్రైవేట్ లిమిటెడ్— 89, మెట్రోస్ స్ట్రీట్, పోర్ట్, బొంబాయి—1.
టెలిఫోన్‌లు: 257517 & 290523 టెలిగ్రామ్‌లు: ఎమ్‌కోఫ్యాన్
mma. 7479 A TEL.

అంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటరు :
మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్,
5-8-522 అబిడ్ రోడ్, హైదరాబాద్—1, టెలిఫోన్ : 35445



ఇప్పుడు సబ్బులలో శ్రీమంత శృంగార తిలకం లక్స్

అంటున్నది సినిమాతార కాంచన



కొత్త లక్స్‌లో అమూల్యమైన కొత్త పరిమళం మరియు అంతర్జాతీయ కొత్త రూపు గలదు

లింటాస్_LTS. 224 M-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్టమైన ఉత్పత్తి

రాష్ట్రంలో దౌర్జన్య చర్యలను కొందరు నాయకులు ప్రోత్సహిస్తున్నారట

రాష్ట్రాలకు ఎక్కువ ఆర్థిక సహాయం

కేంద్ర ప్రభుత్వానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 16 — కేంద్ర ప్రభుత్వం పతకాలలో చాలా రాష్ట్రాలను బదిలీచేసినందున వర్తమాన ప్రణాళికాకాలంలో రాష్ట్రాలకు మరింత ఆర్థిక సహాయం కేంద్రం చేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ నేడు కోరారు.

రాష్ట్రాల సహాయానికి కేంద్రం కేటాయించిన మూడు వేల అయిదు వందల కోట్ల రూపాయలు చాలవని ఆయన ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనడానికి ఆయన రేపు ఢిల్లీ వెడుతున్నారు.

పసిఫిక్ సముద్రంలో రష్యన్ రాకెట్ పరీక్షలు

జూన్ 15 వరకు జరగగలవట

మాస్కో, ఏప్రిల్ 17— పసిఫిక్ సముద్రంలో రాకెట్ పరీక్షలను ప్రారంభించనున్నట్టు సోవియెట్ యూనియన్ నిన్న ప్రకటిస్తూ, హవాయికి వాయవ్య దిశగా తొమ్మిదివేల చదరపు మైళ్ళ దూరంలో నౌకలు, విమానాలు రాకూడదని హెచ్చరించింది.

ఉత్తర పసిఫిక్‌లో లోగడ ఈ పరీక్షలు జరిగాయి. తిరిగి నేడు ప్రారంభమౌతున్న ఈ పరీక్షలు జూన్ 15 వరకు జరగగలవని సోవియెట్ వార్తాసంస్థ టాస్ తెలియజేసింది.

ఈ పరీక్షలు జరిపే ప్రాంతం 110 మైళ్ళ వ్యాసం మేరకు వుంటుంది.

హైదరాబాద్‌లో రైల్వే వారోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 16—

పెరుగుతున్న ప్రజావసరాలను తీర్చడానికి మరింత ఎక్కువగా నిధులను సమకూర్చడానికి దేశం కృషిచేస్తున్న సమయంలో, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం "ఆత్మహత్యాసదృశం" కాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు హెచ్చరించారు.

రాష్ట్రంలో దౌర్జన్య చర్యలకు కొందరు నాయకుల ప్రోత్సాహమున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అల్లర్లకు, విధ్వంసక చర్యలకు పాలరసు, అక్షరాయి పిల్లలను ప్రోత్సహించడానికి కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తుండడంపట్ల ముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చారు. ఇట్టి చర్యలను ప్రోత్సహిస్తూ తాము బాధ్యతాయుతమైన నాయకులని వారు ఏ విధంగా చెప్పుకొనగలరని శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రైల్వే వారోత్సవాలను ప్రారంభిస్తూ ప్రశ్నించారు.

రంగం వెనుకనుంచి వ్యవహారం నడిపిస్తున్న అట్టి నాయకులు, ధైర్యముంటే బయటికువచ్చి ప్రజాభిప్రాయాన్ని ధైర్యంగా ఎదుర్కొనాలని ఆయన సవాల్ చేశారు. విపత్కర పరిస్థితిని ఎవరైనా సరే ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన అన్నారు. అయితే, బెదిరింపులకు లొంగిపోకుండా పరిస్థితిని ఎదుర్కొనడంలోనే శక్తిసామర్థ్యాలు వెల్లడి కాగలవని ఆయన అన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ వివరణ

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.ఎస్. వ్యాజినాథన్ తమ స్వాగతోపన్యాసంచేస్తూ, ప్రసుత ఆందోళనలో రైల్వేలు దాడులకు గురైనట్టు చెప్పారు.

ఎక్కువమంది రైళ్ళలో వెళ్ళవలసిరావడం, రైళ్ళ సర్వీసులకు కొరత ఏర్పడడం వల్ల తుదకు దారులు పడేది ప్రజలేనన్నవిషయాన్ని ఇంతవరకు ఎవరూ అవగాహన చేసుకొనలేదని ఆయన అన్నారు.

"పొగాకుపై ఎగుమతి సుంకాన్ని తగ్గించాలి"

లోకసభలో విదేశ వాణిజ్యశాఖ పద్దులపై జరిగిన చర్చలో శ్రీ మద్ది సుదర్శనం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16—

జీనపనార వస్తువులు, జౌళి వస్త్రాలు, తేయాకు వంటి సంప్రదాయ సిద్ధమైన వస్తువుల ఎగుమతుల వాణిజ్యం పునరుజ్జీవింప చేయాలని పలువురు సభ్యులు నేడు లోకసభలో విదేశ వాణిజ్యశాఖ పద్దులపై జరిగిన చర్చలో సూచించారు.

కొత్త దిగుమతి విధానంవల్ల ఆంధ్రకు చెందిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనం హర్షం వెలిబుచ్చారు. దిగుమతి ప్రత్యామ్నాయాల కార్యక్రమం మరింత చురుకుగా కొనసాగించడానికి అవకాశం వున్నట్టు ఆయన చెప్పారు. ఎగుమతి అభివృద్ధి పథకం అమలులో రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వంతో సహకరించాలని శ్రీ సుదర్శనం విజ్ఞప్తి చేశారు.

విదేశీ మార్కెట్లలో ఇండియా ఎగుమతులు పోటీని తట్టుకోవడానికి వీలుగా, పొగాకువంటి వస్తువులపై ఎగుమతి సుంకాన్ని తగ్గించాలని శ్రీ సుదర్శనం విజ్ఞప్తి చేశారు. పొగాకువల్ల ప్రతి సంవత్సరం దేశానికి రు. 35 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం లభ్యమౌతున్నట్టు ఆయన చెప్పారు

ప్రభుత్వ రంగ పరిశ్రమలు తమఉత్పత్తులలో కొంత భాగాన్ని ఎగుమతికి కేటాయించాలని, అయితే నాణ్యతలను పెంచాలని ఆయన సూచించారు.

రూపాయి చెల్లింపు దేశాలతో వాణిజ్యాన్ని దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలకు ఆర్థిక సహాయం సమకూర్చే నిమిత్తం దుర్వినియోగం చేస్తున్నట్టు ఆయన ఏర్పాటు చేశారు. విదేశంలో ఉమ్మడి పరిశ్రమల అభివృద్ధికి తగు చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

ఎగుమతి—దిగుమతి విధానం ప్రయోజనాత్మకంగా వుండాలని శ్రీ ఎస్. కె. సోమాని (స్వతంత్ర) కోరారు. టెక్స్‌టైల్ పరిశ్రమ అభివృద్ధికి సత్వర చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

కిన్షాసావద్ద డకోటా విమాన ప్రమాదం

49 మంది దుర్మరణం

కిన్షాసా, ఏప్రిల్ 16— కిన్షాసా విమానాశ్రయం నుంచి ఐయిలుదేరిన కొద్దిసేపటికి డకోటా విమానం ఒకటి నేడు కూలిపోయింది. ఆ విమానంలో 50 మంది ప్రయాణీకులు ఉన్నారు.

ధృవపడిన తొలివార్తలనుబట్టి ఒక్కడు మాత్రం సజీవంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

ఆ విమానం కాంగోరిస్ విమాన దళానికి చెందినది. ఆ విమానం కాంగో నదిలో కూలిపోయినట్టు తెలుస్తున్నది.

షెడ్యూలుకులాలు, తెగలవారికి సీట్ల రిజర్వేషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— పార్లమెంటులోను; రాష్ట్ర శాసనసభలలోను షెడ్యూలుకులాలు, తెగలవారికి సీట్ల రిజర్వేషన్ కాలాన్ని తిరిగి పొడిగించడానికి త్వరలో రాజ్యాంగాన్ని సవరించడం జరగగలదని కేంద్ర న్యాయ సంఘ సంక్షేమశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ నేడు లోకసభలో మాచించారు.

పాల్వంచ్‌లో చెరువులకు గండ్లు

భూకంపం ఫలితం

హైదరాబాద్, ఏప్రిల్ 16— నిన్న రాత్రి సంభవించిన భూకంపం ఫలితంగా పాల్వంచలో చెరువులకు గండ్లు పడినట్టు నేడిక్కడకు భద్రాచలం నుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఢిల్లీ చర్చలు

మరి ఇద్దరు ఆంధ్ర నాయకులకు ప్రధాని ఆహ్వానం

హైదరాబాద్, ఏప్రిల్ 16 — తెలంగాణా సమస్యపై పంచ్రతింధులు జరిపే సమిశ్రం తనను ఢిల్లీలో కలుసుకనవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌కుచెందిన మరిఇద్దరు నాయకులను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఆహ్వానించారు, వారు శ్రీ వి. రామారావు, శ్రీ జంగారెడ్డి (ఇద్దరు జనసంఘం ఎమ్. ఎల్. ఎ లు)

ప్రధాని గత పక్షం రోజులుగా తెలంగాణా సమస్యపై రాష్ట్రంలోని అనేక నాయకులతో చర్చలు జరుపుతున్న వివరం పాఠకులకు విదితమే

ముగ్గురు కేంద్ర రక్షణదళ సభ్యులపై వారంట్లు

సీల్డా మేజిస్ట్రేట్‌చే జారీ

కలకత్తా, ఏప్రిల్ 16— కాసీపూర్‌లోని ఆయుధ ఫ్యాక్టరీలో ఏప్రిల్ 8వ తేదీన జరిగిన కాల్పుల సందర్భంగా హత్యానేరం క్రింద ముగ్గురు కేంద్ర రక్షణదళ సభ్యుల అరెస్టుకు సీల్డా పోలీస్ మేజిస్ట్రేట్ నేడు వారంటులు జారీచేశారు.

ఆ కాల్పులలో అయిదుగురు కార్మికులు మరణించారు.

అమెరికాచే కంబోడియా గుర్తింపు

సైగాన్, ఏప్రిల్ 16— కంబోడియా ప్రభుత్వాన్ని 1963 సంవత్సరం తరువాత మొదటి సారిగా అమెరికా ప్రభుత్వం నేడు లాంఛనంగా గుర్తించింది.

ఉభయ దేశాల మధ్య పరిహారం విషయంపై చర్చలు ప్రారంభించేందుకు వెంటనే దక్షిణ వియత్నాం అంగీకరించింది.

కంబోడియా, అమెరికా దౌత్య సంబంధాలు తిరిగి నెలకొల్పుకుంటాయని కంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనౌక నేడు నామ్‌పెన్‌లో ప్రకటించారు.

5 వేల కొరియన్లు జపాన్‌చే హత్య

ఉత్తర కొరియా ఆరోపణ

టోక్యో, ఏప్రిల్ 16—ద్వితీయప్రపంచ సంగ్రామం చివరి దినాలలో, గనులలో పెట్టి మూసివేయడం ద్వారాగాని లేక ఓడలో ఎక్కించి ముంచివేయడం ద్వారాగాని అయిదు వేల మందికి పైగా కొరియన్లను జపాన్ ప్రభుత్వం హత్య చేసిందని ఉత్తర కొరియా నేడు ఆరోపించింది.

"ఆంధ్ర ఉద్యోగులకు రక్షణలేని స్థితి

ప్రభుత్వం విఫలమైందని సంఘ నాయకుని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17—తెలంగాణా ఎన్.జి.ఓలు ఏప్రిల్ 15 వ తేదీన ఒకరోజు లాంఛన సమ్మె జరిపినప్పుడు, కార్యాలయాలకు హాజరైన ఆంధ్ర ఉద్యోగులకు రక్షణలు యివ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓల సంఘం కార్యదర్శి శ్రీ పి. ఎస్. జాన్‌స్టోన్ ఆరోపించారు.

తమ తమ కార్యాలయాలకు స్త్రీలతో సహా ఆంధ్ర ఉద్యోగులు తమ ఇళ్ళవద్ద నుంచి కాలినడకను రావలసివచ్చిందనీ, అనేకచోట్ల ఆందోళనకారులు వారిపై దాడులు చేశారని ఆయన తెలియజేశారు.

ఇక్కడ పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నమౌతున్నదనీ, ప్రభుత్వం గనుక రక్షణ ఇవ్వకపోతే కార్యాలయాలు ఎగాడులుగా మారేకాలం వస్తుందని ఆయన చెప్పారు.

"వేర్పాటు ధోరణులు తెలంగాణాకే నష్టం"

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావినారాయణరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— వేర్పాటు వినాదాల ద్వారా ప్రజలను తప్పుత్రోవ పట్టించవద్దనీ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి తెలంగాణా ఆందోళనకారులకు విజ్ఞప్తి చేశారు.

టువనగిరిలోజరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ, ప్రత్యేక తెలంగాణను ఏదైన ప్రణాళికగాని లేక బ్లూప్రింట్‌గాని వేర్పాటువాదులకు ఉందా? అని ఆయన ప్రశ్నించారు.

తెలంగాణా అభివృద్ధికి ఉపయోగించే అదనపు నిధులు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం మూలంగా ఇవ్వదేలి జకాయిలక్రింది హరించుకుపోతాయనీ, తెలంగాణా మిగులు బడ్జెట్టు అని చెప్పబడేది, చీలిపోయిన తరువాత విడిపోలనా యంత్రాంగానికే సరిపోతుందనీ ఆయన చెప్పారు.

వేర్పాటు ధోరణులను ప్రజలలో రెచ్చగొట్టడం మూలంగా ఎవరికి లాభం లేదనీ, రాష్ట్రాన్ని ముక్కలుచేయటం మూలంగా నాలుగు కోట తెలుగు మాట్లాడే ప్రజల వినాశనానికి తోడ్పడడమే కాకుండా, తెలంగాణా ప్రజలకు శతాబ్దాల తరబడిగా ఉన్న ఆంధ్ర సంస్కృతి వినాశనానికి దారితీస్తుందని ఆయన చెప్పారు.

ఆ పథకో డాక్టర్ రాజ్‌బహదూర్ గౌర్ ప్రసంగిస్తూ, రాజాజీ, స్వార్థపరులైనవక్రపన్నుల కుట్రల మూలంగానే తెలుగు మాట్లాడే ప్రజల ఐక్యత విచ్ఛిన్నమైందని చెప్పారు.

మిడ్నపూర్ ఉపఎన్నిక

శ్రీ వి. కె. కృష్ణమీనన్‌చే నామినేషన్ దాఖలు

మిడ్నపూర్, ఏప్రిల్ 16— మిడ్నపూర్ నుంచి లోకసభకు జరిగే ఉప ఎన్నికకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసే నిమిత్తం మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తమ నామినేషన్ పత్రాలను నేడుదాఖలుచేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని యునైటెడ్ ఫ్రంట్ బలపరచనున్నది.

శ్రీ కృష్ణదాస్‌రాయ్ (కాంగ్రెసు), శ్రీ రీజాద్దీన్ సజాన్ (ఇండిపెండెంట్) కూడా తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద దాఖలు చేశారు.

బంగ్లా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శచీన్ నియోగి మృతి వల్ల ఈ ఉపఎన్నిక జరుగుతున్నది.

పోలింగ్ మే 11వ తేదీన జరగవలసి వుంది.

తెలంగాణాలో గ్రామీణ విద్యుదీకరణ

ప్రతి జిల్లాకు 40 లక్షల కేటాయింపుకు నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 16— తెలంగాణా ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి పథకాన్ని క్రింద ప్రభుత్వం ఇదివరకు ప్రకటించిన తొమ్మిదికోట్ల రూపాయలలో 3.60 కోట్ల రూపాయలు జిల్లాకు 40 లక్షల రూపాయలచొప్పున గ్రామీణ విద్యుదీకరణక్రింద ఖర్చుపెట్టాలని ప్రభుత్వం నిశ్చయించినట్టు నేడు విడుదలచేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తోంది.

ప్రతి జిల్లాలో మిగిలిన మిగతా 60 లక్షల రూపాయలు గతంలో చేపట్టిన కొన్ని పథకాలకు ఎలా ఖర్చుపెటాలో ఈ నెల 30వ తేదీలోపల సూచించవలసిందిగా జిల్లా పరిషత్తులను కోరడమైనది.

అయినా ప్రతి జిల్లాలో పది లక్షల రూపాయలు, చేపట్టిన కార్యక్రమాలలో పూర్తిగాకుండా వున్న పథకాలకు ఖర్చుపెట్టేందుకు అధికారం ఇవ్వబడినట్టు ఆ ప్రకటనలో పేర్కొనబడినది.

రవీంద్ర సరోవర్ సంఘటనల పై న్యాయ విచారణ

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 16— కలకత్తాలోని రవీంద్ర సరోవర్ స్టేడియంలో ఈ నెల 8వ తేదీన జరిగిన అల్లర్ల విషయమై న్యాయవిచారణ జరిపించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

దర్యాప్తు కమిషన్‌కు కలకత్తా హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు నేటి ఉదయం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొన్నారు.

కలకత్తా హైకోర్టుకు చెందిన జస్టిస్ కనువంద్రిఘోష్ అధ్యక్షతన ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ తన నివేదికను ఆరు వారాలలోగా సమర్పిస్తుంది.

రవీంద్ర సరోవర్ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడు టెలిఫోన్ ద్వారా ప్రధానికి తెలిపారు.

అచ్చంపేటలో గాలిలోకి పోలీసుల కాల్పులు

రాళ్ళు రువ్వుతున్న జనసమూహాన్ని చెదరగొట్టడానికి

హైదరాబాద్, ఏప్రిల్ 16— మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేటలో నిన్న అనుమతి ఎదుట రాళ్ళు రువ్వుతున్న జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపినట్టు నేటి రాత్రి ఇక్కడకు అలస్యంగా అందిన వర్తమానం తెలుపుతున్నది.

అయితే, ఈ కాల్పులలో ఎవ్వరూ గాయపడలేదు.

అందుకు ముందుగా బ్యాంకి ఎదుట ఉద్రిక్తులైన 100 మంది జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. బ్యాంకికి చెందిన ఒక ఉద్యోగిని బ్యాంకులోనికి ప్రవేశించనీయకుండా నిలదీసినేసి, ఆయనను బ్యాంకి ఎదుటగా వున్న స్థానిక తెలంగాణా ప్రజాసమితి ఆఫీసువైపుకు ఈడ్చుకొని వెళ్ళినట్టు తెలుస్తున్నది.

జనసమూహం దౌర్జన్య చర్యలకు దిగగా ఒక సబ్‌ఇన్స్పెక్టర్‌కు, నలుగురు కానిస్టేబుల్స్‌కు గాయాలు తగిలాయి.

కాండ్లా రేవు సమస్యలను పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని గుజరాత్ గవర్నర్ శ్రీమన్నారాయణ్ సూచించినట్టు యుఎన్ వార్త.

అయిదు ఇజ్రాయెల్ టాంకుల విధ్వంసం

దక్షిణ జోర్డాన్ లోయ ప్రాంతంలో తిరిగి భీషణ సమరం ప్రజ్వలన

అమ్మాన్, ఏప్రిల్ 16—

దక్షిణ జోర్డాన్ లోయప్రాంతంలో నేటి ఉదయం జరిగిన కాల్పులలో జోర్డానియన్ దళాలు అయిదు ఇజ్రాయెల్ టాంకులను, సైనిక శకటాన్ని, రెండు మరతుపాకుల కేంద్రాలను, ఒక పరిశీలన స్థావరాన్ని ధ్వంసం చేసినట్టు జోర్డానియన్ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

రెండున్నర గంటలసేపు జరిగిన ఆ పోరాటంలో తమకు నష్టం ఏమీ జరగలేదని ఆ ప్రతినిధి చెప్పారు ఆ పోరాటంలో రెండు ఇజ్రాయెలీ ఫిరంగి కేంద్రాలను ధ్వంసం చేసినట్టు కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

మధ్యరకం మరతుపాకులతోను, టాంకు, మోర్టార్‌లతో ఇజ్రాయెలీ దళాలు మొదటగా కాల్పులు ప్రారంభించాయనీ ఆ ప్రతినిధి తెలియజేశారు.

రెండు ఇజ్రాయెల్ ఫైటర్ విమానాలు అల్—మాన్సియా ప్రాంతంలోని పొషాన్, ఉమ్‌టొటాలపై రాకెట్లతోను, నపాం బాంబులతోను దాడిచేశాయనికూడా ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ దాడి భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 10.40 గంటలకు ప్రారంభమైంది. పది నిమిషాలసేపు జరిగింది.

ఆ దాడి మూలంగా జోర్డానియన్ దళాలకు నష్టమేమీ జరగలేదని ఆ ప్రతినిధి చెప్పారు.

రాష్ట్రకాంగ్రెస్, శాసన సభ్యుల సమావేశాలు

విడివిడిగా జరుగనున్నాయని కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 17— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల సమావేశం విడివిడిగా ఏప్రిల్ 21వ తేదీన ఇక్కడ జరుగనున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నేడు విలేకరులకు తెలిపారు.

డిటెన్షన్‌లోవున్న సిటీ జర్నలిస్టు శ్రీ వెంకటేశ్వరరావు

కోర్టుకు హాజరుపరచాలని హైకోర్టు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— సిటీ జర్నలిస్టు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు తరపున హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయబడినందున, ఆయనను రేపు కోర్టుకు హాజరు పరచవలసిందిగా నేడు హైకోర్టు ఆదేశించింది.

తెలంగాణా ఆందోళన సందర్భంగా శ్రీ వెంకటేశ్వరావును ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేయడం జరిగింది.

ఆందోళన సందర్భంగా అరెస్టయిన మరి ఎనిమిదిమంది అధ్యాపకేతరులకు, ఒక్కొక్కరికి రు 200 లు చొప్పున వ్యక్తిగత బాండ్లపై బెయిల్‌ను మంజూరు చేశారు.

వారి తరపున దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ పిటిషన్లను రద్దు కొట్టివేయడం జరిగింది. సత్యాగ్రహం చేస్తున్నందుకు వారిని ఈ నెల తొమ్మిదవ తేదీన అరెస్టు చేశారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ జి. వి. సుధాకర్‌రావు తరపున దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కూడా హైకోర్టు నేడు అనుమతించి, విచారణను రేపటికి వాయిదా వేసింది.

ప్రత్యేక తెలంగాణా కోరుతూ ప్రతిజ్ఞ తీసుకొన్న రెడ్డిహాస్టల్ మార్చి 9వ తేదీన జరిగిన సమావేశానికి శ్రీ రావు హాజరైనారని ఆయనపై నేరం ఆరోపించబడింది. తెలంగాణా సమస్యపై రాజీనామా ఇవ్వవలసిందని శాసనసభ్యులకు విజ్ఞప్తి చేసిన ప్రజా సమితి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారనేది రెండవ ఆరోపణ.

దీర్ఘకాలిక చికిత్స కోసం శ్రీ సుధాకర్‌ను గాంధీ ఆస్పత్రిలో చేర్చారు.

గాలిగుడాలో పోలీసుల లాఠీచార్జి

రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్, గతరాత్రి గాలిగూడా దామన్‌వద్ద పోలీసులు జరిపిన లాఠీచార్జిని ఖండిస్తూ, తెలంగాణా ఆందోళనలో, సంబంధం లేని వారిని కొట్టడమేగాక ఇండ్లలోకి ప్రవేశించి, స్త్రీలను, పిల్లలను కూడా కొట్టారని ఆరోపించారు

ఈ సంఘటనల పట్ల తమతీవ్ర అసంతృప్తిని వెల్లడిస్తూ, అసదు, అక్కడ, ఆ సందర్భంలో తెలంగాణా ఉద్యమకారులు లేరని, పైగా పోలీసులు అమాయక ప్రజలను భయభీతులను చేశారని, ఉద్యమకారులను ఈ విధంగా అణచేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తే అది తప్పును విధానమని చెప్పక తప్పదని ఆయన అన్నారు.

పోలీసుల దమన నీతివల్ల, అమాయక ప్రజలు తమకు తగు రక్షణలు లేవని ఆందోళన చెందుతున్నారు.

ఈ ప్రాంతంలో తగు కట్టుదిట్టాలు చేసి, అరెస్టు చేయబడినవారిని విడుదల చేయవలసిందిగా ఆయన కోరాడు.

నిజామాబాద్ జిల్లాలో శాసనసభ్యుని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17 — శాసన సభ్యుడు శ్రీ మధుమూదనరెడ్డిని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నిజామాబాద్ జిల్లా అర్మూరువద్ద నేడు అరెస్టు చేసినట్టు తెలుస్తున్నదో వీరితో తొమ్మిదిమంది శాసనసభ్యులు అరెస్టు అయ్యారు.

"ధరణ" జరుపుతున్నందుకు నేడు నగరంలో 27 మంది బాలికలతో సహా 70 మందిని అరెస్టు చేసినట్టు పోలీసువర్గాలు తెలియజేశాయి

కాజీపేటకు చెందిన శ్రీ సత్యమూర్తిని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద వరంగల్లులో అరెస్టు చేశారు.

పోచంపాడు ప్రాజెక్టు ప్రాంతంలో టార్పాలిన్ శిబిరానికి విద్యార్థులు విస్తృపెట్టారు. ఇక్కడకు సమీపంలోని నర్సింగిరి పోలీసుపైకి విద్యార్థి సమూహం వెళ్ళి, మూసివేయమని కోరారు. పోలీసులు జోక్యం కలుగచేసుకొన్న తరువాత వారు వెళ్ళిపోయినట్టు తెలుస్తున్నది. జగిత్యాలలో ఎదురుదెబ్బ వ్యక్తులను అరెస్టు చేశారు.

సికిందరాబాద్‌లో ఒక హోటల్‌లోకి మూడు విద్యార్థి దళాలు ప్రవేశించి, డబ్బు చెల్లించకుండానే కడుపునిండా మెక్కి, డబ్బులు చెల్లించమన్నప్పుడు జై తెలంగాణా వినాదాలు ఇచ్చినట్టు ఆరోపించబడుతున్నది.

జైళ్లలోని డిటెన్యూలను చూడగోరేవారిపై ప్రభుత్వం ఆంక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 17— జైళ్ళలో వున్న డిటెన్యూలను సందర్శించడానికి అనుమతించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలను విధించినట్టు కానవస్తున్నది.

ముషీరాబాద్ జైలులోని కొంతమంది డిటెన్యూలను కలుసుకొనడానికి ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ జె. చొక్కారావు, శాసనసభ్యులు శ్రీ పి. నరసింగరావులు వెళ్ళినా, వారికి అధికారులు అనుమతి నివ్వకపోవడంతో ఈ విషయం విదితమౌతున్నది.

అయితే, చంచల్‌గూడా జైలులోని శ్రీ కె. అచ్యుతరెడ్డిని, 151 సెక్షన్ క్రింద అరెస్టయిన మరికొందరిని కలుసుకొనడానికి వారికి అనుమతించడం జరిగింది.

పోలీసుల అత్యాచారాలు: శ్రీ రామబ్రహ్మం ఖండన

హైదరాబాద్, ఏప్రిల్ 17— మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేటలో తెలంగాణా ఉద్యోగులపై పోలీసుల అత్యాచారాలను తెలంగాణా ఉద్యోగుల సంఘం సంయుక్త మండలి కన్వీనర్ శ్రీ పి. రామబ్రహ్మం పదుతీవ్రంగా ఖండించారు.

మాస్కో ఒత్తిడిద్వారా చెక్ పార్టీ మనస్సు మార్పు

లోగడ ద్రోహులుగా పేర్కొన్న ప్రముఖులు నిజాయితీపరులేనని వర్కింగ్ కమిటీ ప్రకటన

ప్రాగ్, ఏప్రిల్ 17— గత వేసవి విప్లవద్రోహులుగా చిత్రింపబడిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు పది మంది నేడు మంచివారనీ, నిజాయితీ గలవారనీ చెకోస్లొవాక్ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం నిన్న ఒక ప్రకటనలో వారిని ప్రకటించింది.

సోవియెట్ ఒత్తిడికి లొంగి చెక్ కమ్యూనిస్టు పార్టీలో అధ్యక్షయవర్గం ఈ ప్రకటన చేసినట్టు కానవస్తున్నది. ఇది చెక్ కమ్యూనిస్టు పార్టీ మాస్కో అనుకూల విధానాన్ని రూపొందించుకోవడంలో తుది పట్టం అని పరిశీలకులు భావిస్తున్నారు.

నిజాయితీపరులైన కమ్యూనిస్టులని చెక్ కమ్యూనిస్టు పార్టీ వర్కింగ్ కమిటీ పేర్కొన్న పదిమంది పేర్లు: వానిల్ బిలాక్, ఫ్రాంటిసెక్ బ్రాబెక్, డ్రహోమిర్ కోల్డర్, ఆంటోనిన్ కెపెక్, జాన్ పిలర్, ఎమిలీరిగ్, అర్నిక్ స్వోబోడా, జొసెఫ్ కెవ్టు, అలోయిస్ ఇంద్రమిలోస్ జాకిస్.

అలెగ్జాండర్ డ్బ్చెక్ సంస్కరణలను ప్రతిపాదించిన ఈ పది మంది గత ఆగస్టులో చెకోస్లొవాకియాపై దాడిచేయవలసిందిగా రష్యాను ఆహ్వానించినట్టు లోగడ ఆరోపించారు.

నాగజాతి సమస్యకు పరిష్కారం

ముఖ్యమంత్రి శ్రీ సేమా వివరణ

కలకత్తా, ఏప్రిల్ 17— నాగ విద్రోహులలో హెచ్చుమంది భారత ప్రభుత్వంతో వివాదం పరిష్కరించుకొనాలని భావిస్తున్నారని, వారిలో చైనాలో అయుధాల కొరకు, శిక్షణకొరకు వెళ్ళినవారు కూడా వున్నారని నాగభూమి ముఖ్యమంత్రి హో కిషేసా నిన్న వెల్లడించారు.

నాగభూమి ముఖ్యమంత్రి కోహిమా నుంచి న్యూఢిల్లీ వెడుతూ నిన్న ఇక్కడకు వచ్చారు. చైనా నుంచి తిరిగివచ్చినవారిలో హెచ్చుమంది అరెస్టుకావడంతో మిగిలినవారు సమస్యను పరిష్కరించుకొనాలని భావిస్తున్నారని ఆయన అన్నారు

భాక్రా విద్యుత్ కేంద్రం

ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

నంగల్, ఏప్రిల్ 17— భాక్రా ప్రాజెక్టుకుడి గట్టు విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రానికి ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ప్రారంభోత్సవం చేశారు.

విద్యుచ్ఛక్తి ప్రజల జీవనప్రమాణాలు పెంపొందేలా దోహదకరమని ఆయన ఈ సందర్భంలో ప్రసంగించారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా అరెస్టయిన బాలికలు

మేజిస్ట్రేట్‌చే ఇద్దరికి కఠిన జైలు శిక్ష విధింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— నిషే

దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాల దైన్య స్థితి

రాయవరం రైతు సభలో ప్రముఖుల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) మార్కాపురం, ఏప్రిల్ 17—

నెల్లూరు జిల్లా దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలకు చెందిన ప్రజల దయనీయ స్థితిని మొన్న రాయవరంలో జరిగిన రైతు సభలో ప్రముఖులు వివరించారు.

ఇక్కడకు సరిహద్దునే గల రైలుస్టేషనుకు సమీపాన్నున్న నెల్లూరు జిల్లా రాయవరంలో నెల్లూరు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన నెల్లూరు జిల్లా నాయకులు శ్రీ ఆనం సంజీవరెడ్డి విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు.

రాయవరం పంచాయతీ సర్పంచ్ శ్రీ గాయం కృష్ణారెడ్డి సన్మాన, స్వాగత పత్రాన్ని సమర్పిస్తూ, అనేక వేల మంది కార్మికులుగల ఆ గ్రామంలో కార్మికవైద్యశాలను నెలకొల్పవలెనని, నీటికరవుకు ఆలవాలమైన ఆ గ్రామంలో రిగ్గు సహాయంతో రెండు బోరింగులను వేయండి. నీటిని సరఫరా చేయించవలెనని, అప్పర్ ప్రయిమరీ పాఠశాలను నెలకొల్పడానికి వలసిన ధనం కట్టినా ఇంతవరకు పాఠశాలను మంజూరు చేయకపోవడం విచారకరమని అన్నారు.

శాసనసభ్యులు శ్రీ పులి వెంకటరెడ్డి ఈ ప్రాంతాల దైన్యస్థితిని విపులీకరించి, నాగార్జునసాగర్ కుడి కాల్వకై ఐక్యతతో కృషి సల్పి నీరు లభించేటట్లు చేసుకోవలెనన్నారు.

మార్కాపురం సమితి అధ్యక్షులు శ్రీ జంకి రామిరెడ్డి ఉపన్యస్తూ నెల్లూరుజిల్లా రాయవరం, కర్నూలు జిల్లా మార్కాపురం ప్రాంతం ప్రజల స్థితిగతులు ఒకేవిధంగా దయనీయంగా వున్నాయన్నారు.

మాజీ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రసంగిస్తూ అన్నివిధాలా వెనుకబడివున్న ప్రాంతాల అభివృద్ధికి ఐక్యతతో కృషిసల్పి సాధించుకోవలసినదిగా కోరారు.

ఆంధ్ర-తెలంగాణా సమస్య గురించి ఆయన ప్రసంగిస్తూ ఉభయప్రాంతాలు ఐక్యతతో వెనుకటివి విస్మరించి ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చేయడం ఎంతో మంచిదన్నారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఇటు కర్నూలు, అటు గుంటూరు జిల్లాలకంటె చాలా వెనుకబడివున్నదని, కర్నూలు జిల్లాలో నూటికి 60 గ్రామాల వరకు. గుంటూరు జిల్లాలో నూటికి 60 గ్రామాల వరకు విద్యుచ్ఛక్తి సరఫరా అయితే నెల్లూరు జిల్లాలో నూటికి 20 గ్రామాలకే సంభవ అవుతున్నదని, మరి పొదిలి, దర్శి తాలూకాలలో నూటికి నాలుగు గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తిలేదని తెలిపారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి ముఖ్యంగా నెల్లూరు జిల్లా ప్రజల సమైక్యతతో కృషి సల్పి తమ పనులను సాధించుకోవలెనని, అరాచక పరిస్థితులకు దోహదం చేయరాదని విజ్ఞప్తి చేశారు.

జగ్గన్నతిమ్మాపురంలో మంచినీటి పథకం

మంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఏప్రిల్ 17— పెద్దాపురం పంచాయతీ సమితికి చెందిన జగ్గన్నతిమ్మాపురంలో నిర్మించిన మంచినీటి పథకాన్ని ఇటీవల రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

పెద్దాపురం సమితి ప్రెసిడెంటు శ్రీ పంతం రాజారావు సభకు అధ్యక్షత వహిస్తూ పెట్టుప్రాంతమైన ఈ గ్రామం ప్రజలు మంచినీటి కరవుతో చిరకాలంగా బాధపడినారని, వారి కష్టాలు ఇక గట్టెక్కాయని అన్నారు.

పెద్దాపురంలో కిరోసిన్ కొరత

పెద్దాపురం, ఏప్రిల్ 17— ఇప్పటికి వారం రోజుల నుంచి పెద్దాపురంలో కిరోసిన్ కొరతతో ప్రజలు కటకట పడుతున్నారు.

ముమ్మిడివరం లైట్ల వెలుతురులోకి పేద ప్రజలు అన్నం తెచ్చుకొని తింటున్నారు. ఇది వసికటిని కుక్కలు వారిని తినినీయకుండా వారితో కలబడడంచేత, కుక్కకాటులకు గురవుతున్నారు.

వర్తకునికి జరిమానా

పెద్దాపురం, ఏప్రిల్ 17— కాకినాడ ఇన్‌చార్జి ఫస్ట్ అడిషనల్ మున్సిఫ్‌షేజిస్ట్రేటు శ్రీ ఆర్. ఎన్. పాత్రో, మొన్న దుకాణాల దళం ఉల్లంఘించి అదివారంనాడు దియ్యం అమ్మినందుకు, నోటీసుబోర్డు వుంచనందుకు సామర్లకోటకు చెందిన ఒక వర్తకునికి రు 50 ల జరిమానా విధించారు.

పెద్దాపురం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టరు శ్రీ జంగా జనార్దనరావు కేసును సమోదు చేయగా, కాకినాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ పుష్పులూరి సత్యనారాయణ ప్రాసిక్యూషన్‌ను నిర్వహించారు.

కనిగిరిలో ఉప్పునీటిని త్రాగుతున్న వైనం

కనిగిరి ఏప్రిల్ 17— నెల్లూరు జిల్లా కనిగిరి పంచాయతి సర్పంచ్ శ్రీ వి. వి. కొండయ్య నేడొక ప్రకటన చేస్తూ, కనిగిరిలో గత నెల రోజులుగా త్రాగేనీరు కరవయినదని, దాపులు పూర్తిగా ఎండిపోయాయని విధిలేక ఉప్పునీటిని త్రాగుతూ ఇక్కడి ప్రజలు కాలం గడుపుతున్నారని, ఆ ఉప్పునీటి బావులు కూడా ఎండి పోతున్నాయని తెలియజేశారు.

జిల్లాకలెక్టరు సత్వర చర్యలను తీసికొని లారీలద్వారా నీటిని సరఫరా చేయించవలెనని, కనీసం ఒక రిగ్గు యంత్రాన్నయినా ఎంపి పాఠశాల జలాలను వెలికి తెప్పించే ఏర్పాట్లు చేయవలెనని ఆయన కోరారు.

భీమవరంలో పాలు సరఫరా కేంద్రానికి ప్రారంభోత్సవం

భీమవరం, ఏప్రిల్ 17— పశ్చిమ గోదావరి జిల్లా కోఆపరేటివ్ మిల్కు మార్కెటింగ్ సొసైటీవారి భీమవరం బ్రాంచికి మొన్న మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ అబ్బవరపు నరసింహారావు ప్రారంభోత్సవం కావించారు.

సభకు శ్రీ పంపన చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ ఎ. వాగయ్య ఈ ప్రజాళిక ఏర్పాటును విపులీకరించారు.

శ్రీ నరసింహారావు, శ్రీ జి బాపిరాజు తదితర ప్రముఖులు ఉపన్యసించారు.

జిల్లామార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు, కోఆపరేటివ్ డిప్యూటీ రిజిష్ట్రారు శ్రీ యు. వేంకటరావుగారు సొసైటీవారికి తగుసలహాలు ఇచ్చారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

మార్కాపురం ఏప్రిల్ 17— ఇటీవల ఇక్కడి శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు రథోత్సవంతో ముగిశాయి.

ఈ సంవత్సరం కార్యనిర్వహణాధికారి శ్రీ కె పాపయ్య, ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ బొగ్గరపు వెంకటశేషయ్య సభ్యులు శ్రీ కె టి. నరసింహాచార్యులు ప్రత్యేక శ్రద్ధవహించి ఏర్పాటులుచేయించారు.

రథోత్సవానికి సుమారు 30 వేల మందికి పైగా హాజరయారు.

గత సంవత్సరం కరవు ఏర్పడడంవల్ల పంటలు పోయినందున గడుదోత్సవ అన్నదానం ప్రతి సంవత్సరంవలె జరగలేదు.

పురునాడు స్వామివారి ఉత్సవంలో కావడ్ల గొడుగు విరిగి పడినది.

నిజామాబాద్‌లో ప్రదర్శనశాల

30 వేల రూపాయలు లాభం

నిజామాబాద్, ఏప్రిల్ 17— స్థానిక పారిశ్రామిక ప్రదర్శనశాల మేనేజింగ్‌కమిటి ఇటీవల ఇక్కడి జిల్లాకలెక్టరు శ్రీ డి. శంకర గురుస్వామి అధ్యక్షతన సమావేశమై ఎగిబిషన్ ఆదాయ వ్యయాల వివరాలను ఆమోదించింది.

ఈ సంవత్సరం ఆదాయం నుంచి మరొక పాఠశాల భవనాన్ని నిర్మించాలని తీర్మానం నిర్ణయించింది.

ఈ ఏడాది ఎగిబిషన్ సొసైటీకి 30 వేల రూపాయలు లాభం రాగలదని కలెక్టరు తెలిపారు.

కొవ్వూరు రోటరీ క్లబ్బుకు నూతన కార్యవర్గం ఎన్నిక

కొవ్వూరు, ఏప్రిల్ 17— ఇటీవల ఇక్కడి రోటరీ క్లబ్బు నూతన సంవత్సర కార్యవర్గానికి ఈ కింది వారిని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు శ్రీ మానాప్రగడ శ్రీరాములు. ఉపాధ్యక్షులు: శ్రీ పుప్పల నరసింహమూర్తి, కార్యదర్శి: శ్రీ జె. ఎన్. భట్, సహకార్యదర్శి: శ్రీ వి. లక్ష్మణస్వామి. కోశాధికారి శ్రీ రంగవధులు ధృవుడు. సార్జంట్ ఎట్ ఆర్మ్స్: శ్రీ ఎం. వి. సత్యనారాయణ(రాజు), డైరక్టరు: సర్వశ్రీ ఎ. శ్రీనివాస్, బి. రామలింగం. సి హెచ్. ఎల్. వి. రమణారావు, ఆర్. సూర్యనారాయణ.

స్థానిక సంస్కృత పాఠశాలలో జరిగిన రోటరీ కబ్బు సమావేశంలో 'సమాచారమ్' దినపత్రిక సంపాదకులు శ్రీ గంధం సీతారామాంజనేయులు ప్రసంగించారు. సభకు క్బబు ప్రెసిడెంటు డాక్టరు పి. ఎస్. కామేశ్వరరావు అధ్యక్షత వహించి, వక్తను పరిచయం చేశారు. క్బబు కార్యక్రమావళిని రోటేరియన్ ఎ. శ్రీనివాస్ వివరించారు. రోటేరియన్ వి. నరసింహమూర్తి వందన సమర్పణం చేశారు.

జలియన్ వాలాబాగ్ స్వాతంత్ర్యవీరులకు యువజన సంఘం శ్రద్ధాంజలి

రాజమండ్రి, ఏప్రిల్ 17— స్థానికకృష్ణారావుపేట యువజన సంఘంవారు మొన్న శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి అధ్యక్షతన సమావేశమై భారత స్వాతంత్ర్యపోరాటంలో అసువు లర్పించిన స్వాతంత్ర్య వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను బలిదానం చేసిన జలియన్‌వాలాబాగ్ యోధులకు యువజన సంఘం శ్రద్ధాంజలి ఘటిస్తున్నదని వారు తీర్మానించారు.

చీరాలలో ఆత్మహత్య

చీరాల, ఏప్రిల్ 17—పిల్లి సుబ్బారావు అనే 40 సంవత్సరాల వ్యక్తి 11వ తేదీ సాయంత్రం ఇక్కడి ప్రభుత్వం ఆసుపత్రి వెనుక స్పృహలేక పడివుండగా చూచి అక్కడివారు కొందరు అతనిని ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చగా కొద్దిసేపటికి చనిపోయాడు.

అతను ఆత్మహత్య చేసుకొన్నాడని నిర్ధారించారు.

చీరాల పబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. శ్రీరాములు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీచుక్కపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల కర్తవ్యం

తూర్పు గోదావరి బార్ ఫెడరేషన్ సభలో లా ప్రొఫెసరు శ్రీ బాలసుబ్రహ్మణ్యం హెచ్చరిక

రాజోలులో మున్సిఫ్ కోర్టు స్వర్ణోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజోలు, ఏప్రిల్ 17—

ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ఠం చేయడానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు దోహదం కూర్చాలని మద్రాసు లా కాలేజీకి చెందిన ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం ఇక్కడ జరిగిన సభలో ఉద్బోధించారు.

తూర్పుగోదావరిజిల్లా బార్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. పార్థసారథి అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

ఆహ్వానసంఘం అధ్యక్షులు, స్థానిక ప్రభుత్వ న్యాయవాది శ్రీ వాడేపు సుబ్రహ్మణ్యం స్వాగత వివేచికను సమర్పించారు. జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సి. కృష్ణారావు జాతీయపతాకను ఆవిష్కరించారు.

ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం తమ ఉపన్యాసంలో న్యాయవాదివృత్తికి చెందిన వివిధవిషయాలను కూలంకషంగా చర్చించి, ప్రస్తుత తరుణంలో ఇటు న్యాయవాదులు, ఇటు న్యాయపీఠాలు బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన జాతీయ ప్రయోజనాలను గుర్తించవలెనని హెచ్చరించారు.

భారతదేశంలోని న్యాయస్థానాలు ప్రపంచంలోని ఏ ఇతర దేశాల న్యాయ సంస్థలకు తీసిపోకుండా రీతిలను సృష్టించవలెననే ధ్యేయంగా కృషి చేయవలెనని ఆయన హితవు పలికారు.

జిల్లా సెషన్ జడ్జి శ్రీ కె. వెంకటరంగయ్య, అడిషనల్ సెషన్ జడ్జి శ్రీ ఎం. ఎ. ఖాదర్‌ఖాన్ ప్రభృతులు కూడా సభలో మాట్లాడారు.

న్యాయవాద వృత్తిలో విశేషమైన కృషి చేసిన కుటుంబీకులు సర్వశ్రీ వాడేపు పాపయ్య పంతులు వలచోళ్ళ పద్మనాభం నాయుడు, చిమిడిపాటి సత్యనారాయణ, కొమ్ముల సత్యనారాయణమూర్తి గార్లను జిల్లా ఫెడరేషన్ ఆధ్వర్యాన నూతన వస్త్రాలతో సత్కరించారు.

న్యాయవాది శ్రీ ఆలెం నరసింహమూర్తి కృతజ్ఞతలను తెలిపారు.

రాత్రికి రాజోలు బార్ రిక్రియేషన్ క్లబ్బువారు "లంకెల బిందెలు" నాటకాన్ని ప్రదర్శించారు.

మున్సిఫ్‌కోర్టు స్వర్ణోత్సవం

రాజోలు, ఏప్రిల్ 17— స్థానిక జిల్లా మున్సిఫ్‌కోర్టు స్వర్ణోత్సవం మొన్న జరిగినది, జిల్లా సెషన్ జడ్జి శ్రీ కె. వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. పార్థసారథి సభను ప్రారంభించి, రాజోలు కోర్టు విశిష్టతను అభినందించారు.

బార్‌కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ వాడేపు సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు, ప్రత్యేక సబ్-కోర్టును రాజోలులో స్థాపించడం అత్యవసరమన్నాడు.

శ్రీ పొన్నాడ హనుమంతరావు కృతజ్ఞతలను తెలిపారు.

తురుమెళ్లిలో జూనియరు కాలేజి స్థాపనావకాశాలు

తురుమెళ్ళ, ఏప్రిల్ 17— గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తురుమెళ్ళ హయ్యర్ సెకెండరీ స్కూలును జూనియరు కాలేజీగా మార్చడానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఇటీవల యూనివర్సిటీ కమిషన్ సభ్యులు వచ్చారు.

కమిషన్‌లో డాక్టరు కె. వి. ఎస్. శాస్త్రి, డాక్టరు పి. వెంకటరావు, డాక్టరు డి. ప్రేమస్వరూప్ సభ్యులు. గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. హనిబల్లు కూడా కమిషన్‌తో ఉన్నారు.

యూనివర్సిటీ కమిషన్ సభ్యులకు శాసనసభ్యులు శ్రీ యడపాటి వెంకటరావు, డాక్టరు పావులూరి కృష్ణచౌదరి, ప్రధానోపాధ్యాయులు శ్రీ గద్దె వీరరాఘవయ్య, గ్రామ ప్రముఖులు శ్రీ ఎర్రబతినేని శివలింగయ్య ప్రభృతులు స్వాగతం పలికారు.

పాఠశాలకు చుట్టూ పది హైస్కూళ్ళున్నాయని, జూనియరు కాలేజీ స్థాపనకు తురుమెళ్ళ స్కూలు అన్ని విధాల తగిలున్నదని హెడ్మాస్టరు వివరించారు.

కమిషన్ సభ్యులు తమ సంతృప్తిని వెలిబుచ్చారు, కళాశాల స్థాపనకు రెండు లక్షల రూపాయలు కావలెనని కోరారు.

గ్రామస్థులు ఉత్సాహంతో సహాయపడగలమని వాగ్దానం చేశారు.

టీచర్లకు చక్కెర

గన్నవరం సమితిలో కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరిగొప్పుల, ఏప్రిల్ 17— కృష్ణాజిల్లా గన్నవరం సమితి ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. నాగలింగం అధ్యాపక తహసీల్దారు శ్రీ కె. ఎస్. హయగ్రీవమూర్తి ప్రతివిదివర్గం కలుసుకొని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా చక్కెరకొటా ఏర్పాటు చేయవలెనని విజ్ఞప్తి చేశారు.

గన్నవరం సమితిలోని ప్రాథమికోపాధ్యాయులకు ప్రత్యేకంగా చక్కెర కోటాను కేటాయించారు.

ఉపాధ్యాయుల ఆదాయాలు అంతాయని, త్వరలోనే చక్కెర బట్వాడా జరుగుతుందని శ్రీ హయగ్రీవమూర్తి తెలిపారు.

ఉపాధ్యాయ సంఘం ఏర్పడి స్వల్పకాలమే అయినప్పటికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాలకు అది కృషి చేస్తున్నందుకు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

కాళహస్తి సమితిలో హరిజనులకు ఇండ్ల స్థలాలు

కాళహస్తి, ఏప్రిల్ 17— చంద్రగిరి సబ్ కలెక్టరు శ్రీ వి. ఆనందరావు కాళహస్తి సమితి పొయ్యి గ్రామంలో సమితి ప్రెసిడెంటు శ్రీ కె. సి. రామిరెడ్డి అధ్యక్షతన 46 హరిజన కుటుంబాలకు ఇండ్ల స్థలాలను పట్టాలను పంచిపెట్టారు. ఇండ్లు కట్టుకోవడానికి ఒక్కొక్కరికి రు 50 ల నగదు సహాయం చేశారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. వెంకటామానాయుడు ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు.

జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ యు కృష్ణమూర్తి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. నాగయ్య ప్రభుత్వం హరిజనులకు చేస్తున్న సహాయ కార్యక్రమాలను వివరించారు.

చిత్తూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకికి ఎన్నికలు

కాళహస్తి, ఏప్రిల్ 17— చిత్తూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకి స్పెషల్ ఆఫీసరు పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా వున్నది.

కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు, స్పెషల్ క్యాటగిరి డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ అబ్దుల్ కరీంఖాన్‌ను ఎన్నికల నిర్వహణాధికారిగా నియమించారు.

ఆయన నేడొక ప్రకటన చేస్తూ 19వ తేదీన నామినేషన్లను దాఖలు చేయవలెనని. ఉపసంహరణ 21వ తేదీన, ఎన్నికలు 28న జరుగుతాయని తెలిపారు.

చెరకు రైతుల సమావేశం

ఉయ్యూరు, ఏప్రిల్ 17— ఉయ్యూరు చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతం చెరకు రైతుల సమావేశం 18 వ తేదీ సాయంత్రం వాలుగుండలకు ఇక్కడ జరుగుట ది మిగిలిపోయే చెరకు, బోనసులు, ఆర్థిక సదుపాయాల గురించి సమావేశంలో చర్చిస్తారు.

ప్రభుత్వం మోటారు డ్రయివర్ల సంఘం

పశ్చిమ గోదావరిలో ఎన్నికలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 17— పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వం మోటారు డ్రయివర్ల సంఘానికి సర్వశ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షులు, పి. సింహాచలం ఉపాధ్యక్షులు, ఎస్. లాల్ కార్యదర్శి, కె. ఎస్. దేవరాజు సంయుక్త కార్యదర్శి, సి రాఘవులు కోశాధికారి కె. అప్పన్న ఆర్గనైజరు, మరి 18 మంది సభ్యులుగా ఎన్నికయారు

శ్రీ కె. రసూల్ సభకు అధ్యక్షత వహించారు.

పీపియారిటీ గలవారి సర్వీసును పర్మినెంటు చేయవలెనని, డ్రయివర్ రిస్కు అలవెన్సును అమలు చేయవలెనని, ఎపి. డి. సి. స్కేలును అమలు చేయవలెనని ప్రభుత్వాన్నర్థిస్తూ వారు తీర్మానించారు.

రాష్ట్ర వైద్యశాఖాధికారి మైలవరం సందర్శన

మైలవరం, ఏప్రిల్ 17— కృష్ణాజిల్లా మైలవరం పంచాయతి సమితి ఆధ్వర్యాన నడుపుతున్న హాస్పిటల్ స్థాయిని పెంచి, ప్రభుత్వం హాస్పిటలుగా రూపొందించే సందర్భాన్ని పురస్కరించుకొని మొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టరు శ్రీ బి. భూషణరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి శ్రీ అర్జునరావు ఇక్కడకు వచ్చారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎ. సత్యనారాయణ, మెడికల్ ఆఫీసరు శ్రీ జి. వెంకటేశ్వరరావు హాస్పిటలుకు సంబంధించిన వివరాలను తెలిపారు.

అనుమతి వివరణకు కావలసిన స్థలాన్ని చూసి, డైరెక్టరు సంతోషించి, వెంటనే సమితి హాస్పిటలును గవర్నమెంటు కిందకు తీసుకోడానికి ప్రయత్నించగలనని వాగ్దానం చేశారు.

పెదనందిపాడులో లలిత కళాపరిషత్తు సమావేశం

పెదనందిపాడు, ఏప్రిల్ 17— మొన్న ఇక్కడి అర్ట్సు, సైన్సు కళాశాలలో లలిత కళాపరిషత్తు చతుర్థ సమావేశం డాక్టరు కొర్రపాటి గంగాధరరావు అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రాయుడు స్వాగతం పలికారు.

సర్వశ్రీ పొన్నూరి పున్నయ్య, మాచిరాజు బాలగంగాధర శర్మ, కొండవీటి లక్ష్మీనారాయణ నాటకం. నాటక కళ, నటన అనే విషయాల గురించి ఉపన్యసించారు.

సహాయ కార్యదర్శి శ్రీ తాడేపల్లి కృష్ణమూర్తి కృతజ్ఞతలతో సభ ముగిసినది.

గన్నవరం సమితిలో ట్యూటెక్నీ శిబిరాలు

గన్నవరం, ఏప్రిల్ 17— కృష్ణాజిల్లా, గన్నవరం బ్లాకుకు చెందిన పెదఅవుటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ట్యూటెక్నీ శిబిరంలో 16వ తేదీ నాటికి 504 అపరేషన్లు, వీరవల్లి గ్రామంలో శిబిరంలో 438 అపరేషన్లను చేశారు.

జిల్లా ఆరోగ్యశాఖాధికారి పర్యవేక్షణలో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు.

తురుమెళ్లిలో జూనియరు కాలేజి స్థాపనావకాశాలు

తురుమెళ్ళ, ఏప్రిల్ 17— గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తురుమెళ్ళ హయ్యర్ సెకెండరీ స్కూలును జూనియరు కాలేజీగా మార్చడానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఇటీవల యూనివర్సిటీ కమిషన్ సభ్యులు వచ్చారు.

కమిషన్‌లో డాక్టరు కె. వి. ఎస్. శాస్త్రి, డాక్టరు పి. వెంకటరావు, డాక్టరు డి. ప్రేమస్వరూప్ సభ్యులు. గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. హనిబల్లు కూడా కమిషన్‌తో ఉన్నారు.

యూనివర్సిటీ కమిషన్ సభ్యులకు శాసనసభ్యులు శ్రీ యడపాటి వెంకటరావు, డాక్టరు పావులూరి కృష్ణచౌదరి, ప్రధానోపాధ్యాయులు శ్రీ గద్దె వీరరాఘవయ్య, గ్రామ ప్రముఖులు శ్రీ ఎర్రబతినేని శివలింగయ్య ప్రభృతులు స్వాగతం పలికారు.

పాఠశాలకు చుట్టూ పది హైస్కూళ్ళున్నాయని, జూనియరు కాలేజీ స్థాపనకు తురుమెళ్ళ స్కూలు అన్ని విధాల తగిలున్నదని హెడ్మాస్టరు వివరించారు.

కమిషన్ సభ్యులు తమ సంతృప్తిని వెలిబుచ్చారు, కళాశాల స్థాపనకు రెండు లక్షల రూపాయలు కావలెనని కోరారు.

గ్రామస్థులు ఉత్సాహంతో సహాయపడగలమని వాగ్దానం చేశారు.

సందిగామ, చిల్లకలు సమితులలో నీటి ఎద్దడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, ఏప్రిల్ 17— ఇటీవల చిల్లకల్లు సమితి ప్రాంతాలలో నీటికొరత గలత్తురగూడెపాడు, మాచినేనిపాలెం, శివాపురం, కాకరవాయి, వత్సవాయి, మాచినేనిపాలెం, గండాయి మొదలయిన గ్రామాలలో నీటిఎద్దడి వివరణ పరిశీలనకై శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్యశ్రేష్ఠి, సందిగామ తహశీల్దారు శ్రీ అర్. సత్యనారాయణ, సందిగామ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. రామకృష్ణారావు, చిల్లకలు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు పర్యటించారు.

త్వరలోనే సందిగామ బ్లాకులోని 26 గ్రామాలకు, చిల్లకల్లు బ్లాకులోని ఎనిమిది గ్రామాలకు మంచినీటికై నూతులలో పూడికలు తీయించడానికి ప్రయత్నం చేస్తామని వారు హామీ ఇచ్చారు.

కావలిలో ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం ఎన్నికలు

కావలి, ఏప్రిల్ 17— నటరత్న, సర్వశ్రీ నందమూరి తారక రామారావు అభిమాన సాంస్కృతిక సంఘంవారు ఇటీవల ఇక్కడి తమ తొలి సమావేశం శ్రీ ఆర్. వై. రెడ్డి అధ్యక్షతన జరుపుకొన్నారు. శ్రీ కోసూరు రమణయ్య సంస్థ ఆదర్శాలను వివరించారు.

శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి గౌరవ అధ్యక్షులు, శ్రీ పులిపాటి సింహాద్రి అధ్యక్షులు శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ వలీ. శ్రీ ఎ. వేణుగోపాల్ ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. డి. అహమ్మద్ భాషా కార్యదర్శి, శ్రీ కొసూరు రమణయ్య, శ్రీ పి. మస్తాన్ రెడ్డి సంయుక్త కార్యదర్శులు, శ్రీ ఆర్. యలమందారెడ్డిను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

మరికొన్ని విద్యాసంస్థల వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, ఏప్రిల్ 18— జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి స్థానిక బాలికోన్నత పాఠశాల 10 11 వ తరగతి విద్యార్థినులకు ఇటీవల పీఠోత్సవ సందేశమిచ్చారు.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ప్రఫుల్లముఖి ప్రధాన అతిథులకు, బహుమతి ప్రదాయిని జమీరి విశాలాక్షికి స్వాగతం పలికారు.

ఎనిమిది, తొమ్మిదవ తరగతి విద్యార్థినులు స్కూలు పిరిచివేళ్ళే 10, 11వ తరగతి విద్యార్థినులకు పీఠోత్సవ పత్రాలను సమర్పించారు.

కె. వి. భూపాలపురం

కాళహస్తి, ఏప్రిల్ 17—కె. వి. భూపాలపురంలోని ఉన్నత పాఠశాల డ్రిల్లియ వార్షికోత్సవం ఇటీవల విద్యాశాఖ మాజీ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి అధ్యక్షతన జరిగినది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. మునుస్వామి మొదలియార్ స్వాగతం పలికారు. పంచాయతి సర్పంచ్ శ్రీ వెంకటప్పనిరెడ్డి, శ్రీ గంగారాంరెడ్డి ఉపన్యసించారు.

గూడూరు

గూడూరు, ఏప్రిల్ 17— ఇటీవల ఇక్కడి జిల్లా పరిషత్తు మర్రిపర్వస్ స్కూలు వార్షికోత్సవం మున్సిఫ్ మాజీ సర్రేస్టరు శ్రీ జి. ఎస్. ఆనందరావు అధ్యక్షతన జరిగినది, హెడ్మాస్టరు శ్రీ జి. రాధాకృష్ణయ్య స్వాగతోపన్యాసం చేశారు. ఏర్పాట్లు సంఘ అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి వార్షిక వివేదికను చదివారు. శ్రీ దడ్డ్యు. రఘునాథ్ మాట్లాడారు. శ్రీ జి. రాధాకృష్ణమూర్తి బహుమతి ప్రదానం చేశారు.

నల్లూరుపాలెం

రేపల్లె, ఏప్రిల్ 17— ఇటీవల నల్లూరుపాలెంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరిగినది. సభకు గుంటూరుజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ అమిరినేని సుబ్బారావు జండా ప్రతిష్ఠచేశారు, పాఠశాల వివేదికను ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. సుబ్బారావు వివేదించారు.

రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ మైనేని సీతారామయ్య, రేపల్లె పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. బుచ్చిరావు బాపూజి, నెహ్రూ చిత్రపటాలను ఆవిష్కరించారు.

శ్రీయుతులు కొండూరి శీతారామయ్య, గద్దె వీరరాఘవయ్య, కలపాల రాజయ్య చౌదరి, ఎల్లపట్ల పంచాయతీసమితి ప్రసిడెంటు శ్రీ తుంశిల రాధాకృష్ణమూర్తి విద్యార్థులకు క్రమశిక్షణ గురించి వివరించారు.

శ్రీ ఎస్, సత్యనారాయణ వందన సమర్పణలతో సభ విజయవంతంగా ముగిసింది.

మురికిపూడి

మురికిపూడి, ఏప్రిల్ 17— గుంటూరు జిల్లామురికిపూడిలో శ్రీమతి కందిమళ్ళశ్రీదాంబ జిల్లాపరిషత్తు

క్షేత్రాభిరామం

గాంధీఉత్సవాలఅంతర్జాతీయ బ్యాట్ మింటన్ పోటీలు

పన్నెండు దేశాలు పాల్గొనగలవట

జె పూర్, ఏప్రిల్ 17—

అక్టోబరు రెండు నుంచి ఆరవ తేదీవరకు లక్నోలో జరిగే గాంధి శతజయంతి ఉత్సవాల అంతర్జాతీయ బ్యాట్ మింటన్ పోటీలలో పాల్గొనేందుకు పన్నెండు దేశాలు తమ క్రీడాకారులను పంపుతాయి

అయిదు రోజులుపాటు జరిగే ఈపోటీలకు రెండు లక్షల 25 వేల రూపాయలు ఖర్చు కానున్నట్టు అఖిల భారత బ్యాట్ మింటన్ సంఘం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఇండియాలో జరిగే బ్యాట్ మింటన్ పోటీలలో ఇన్ని దేశాలు పాల్గొనడం ఇదే ప్రథమం.

ఇండోనేసియా, మలేసియా, జపాన్, డెన్మార్క్, ఇంగ్లాండు, హాలెండు, ఎత్తు జర్మనీ, స్వీడన్, స్విట్జర్లాండు, స్కాట్ లాండు దేశాలు పాల్గొంటాయి.

అగ్నిప్రమాదంలో బాలిక మృతి

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17 — శ్రీకాకుళం జిల్లా భానాపురం గ్రామంలో మొన్న సంభవించిన దారుణ అగ్నిప్రమాదంలో ఎనిమిదేళ్ళ బాలిక మరణించింది మరి 800 పూరిండ్లు దగ్ధమయ్యాయి. మొత్తం నష్టం రు. 1.75 లక్షల మేరకు వుండగలదని అంచనా వేశారు.

దక్షిణ మండలం బ్యాట్ మింటన్ పోటీలు

హైదరాబాద్ జట్టు వెళ్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 17— మే రెండు నుంచి నాలుగువరకు క్విలన్‌లో జరిగేదక్షిణ మండలం బాల్‌బ్యాట్‌మింటన్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే హైదరాబాద్ జట్టుకు నాన్ ప్లేయింగ్ కెప్టెన్‌గాను, మేనేజరీగాను శ్రీ సి.ఎస్. ప్రకాశరావును నియమించారు

శ్రీ కోదండరామయ్య వైస్-కెప్టెన్. ఇందులో రహీంఖాన్, గోపాలరాజు, సత్తార్ ఖదీర్ అహమ్మద్, గమీత్, రామచంద్ర మూర్తి వున్నారు.

రిజర్వు: వజీద్, షమీమ్, హమీద్, కృష్ణమూర్తి.

నాగపూరు, షోలాపూరులలో చట్టబద్ధమైన రేషనింగును మే ఒకటవ తేదీ నుంచి రద్దుచేయడానికి నిశ్చయించినట్టు బొంబాయి వార్త.

"పూరీ ఆచార్య క్షమాపణ చెప్పాలి"

సాంస్కృతిక స్వేచ్ఛాసమితి హైదరాబాద్ సభ్యుల సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 17— అస్పృశ్యతపై పూరీ ఆచార్య చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్యానాలను విమర్శిస్తూ పరిస్థితి చేయిదాటకమునుపే పిర్నిబంధంగా జాతికి క్షమాపణ చెప్పుకొనవలసిందని ఆయనను కోరుతూ భారతీయ సాంస్కృతిక స్వేచ్ఛా సమితి హైదరాబాద్ శాఖకు చెందిన ఏడుగురు సభ్యులు ఒక ప్రకటనను చేశారు.

అందులో ఇలా వుంది.

"అస్పృశ్యతపై యథార్థంగా చేసిన ప్రసంగం, తదనంతర అయన దానికి ఇచ్చిన వ్యాఖ్యానం: ఈ రెండు శ్రీ శంకరాచార్యకు మానవత్వం పట్ల వ్యతిరేకభావాలు వున్నాయని విదితం చేస్తున్నాయి.

"గడించిన పాతకాలపు మూఢనమ్మకాలను అయన అంటిపెట్టుకొని ప్రేలాడడం చేత నిజానికి తన క్షేమం ఎటువంటిదో కూడా చూచుకొనలేక పోతున్నారు. మతాన్ని మార్కెటులకి తెస్తున్నారు.

"మనిషికి భగవంతునికి పవిత్రమైన బంధనంగా మతాన్ని కొనసాగనీయవలసింది పోయి అధునాతన స్వేచ్ఛాలకు దన్నా సరళికి అవరోధం కల్పిస్తున్నారు."

ఆ ప్రకటనపై ఈ దిగువ వారు సంతకాలు చేశారు. శ్రీయుతులు డాక్టర్ అజం ఖాన్ మిర్జా, ఎస్. కె. ఆచార్య, ఎ. ఎస్. నరసింహారావు, ఎస్. ఇస్మాయ్యి, పి. సత్యనారాయణ, బి ఎలియాస్, పి. వి. సుబ్బారావు

కాలికట్ సమీపంలో చెట్టుకు బస్సు డీ

45 మందికి గాయాలు

కాలికట్, ఏప్రిల్ 17—ఇక్కడకు సమీపంలో తిరువయవద్ద మొన్న జరిగిన ఒక బస్సు ప్రమాదంలో 45 మంది గాయపడ్డారు.

తీవ్రంగా గాయపడిన పదిమందిని ఇక్కడ వున్న మెడికల్ కాలేజి ఆస్పత్రిలో చేర్చారు.

మిగిలిన వారికి తిరూర్ మంజేరి ఆస్పత్రులలో చికిత్స జరుగుతున్నది.

ఇక్కడకు అందిన వార్తల ప్రకారం ఈ ప్రయివేట్ బస్సు మరిచెట్టుకు డీకొనగా ఈ దుర్ఘటన జరిగిందని తెలుస్తున్నది.

బస్సును వగలగొట్టి ప్రయాణీకులను రక్షించవలసి వచ్చింది.

విపణివీధి

విజయవాడ, ఏప్రిల్ 17—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్	470.00
10 గ్రాములు	4.75

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపల్లి	75 కి.గ్రా.	48.00
నెంబర్లు		—

బియ్యం (పాతవి)

అక్కుపల్లి	100 కి. గ్రా	105.00
నెంబర్లు		118.04

అపరాలు

కందులు	77.00
మినుములు	99.00
పెసలు	104.00
శనగలు	85.00
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	393.70

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 17—
(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	144.00
వేరుశనగ నూనె	390.00
వేరుశనగ పిండి	41.00
ఆముదం నూనె	265.00

"రైళ్ళను సరియైన వేళకు నడపాలి"

ఉద్యోగులకు మంత్రి శ్రీ రామ్ సుభగ్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— రైలుబళ్ళను వేళకు నడపటం రైల్వే ఉద్యోగుల ప్రథమ బాధ్యతయని రైల్వే శాఖమంత్రి శ్రీరామ్ సుభగ్‌సింగ్ విన్నవించారు. ప్రయాణీకుల బండను పరిశుభ్రంగా ఉంచాలన్నారు రైల్లు ప్యాన్లు ఇతర సౌకర్యాలు ఉన్నదేదట్లు చూడాలని కూడా చెప్పారు.

ఇండియన్ రైల్వేల 116 వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుంచి ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు.

బయాఫా తాత్కాలిక రాజధానికి 12 మైళ్ళ దూరంలో వున్న బెండీ పట్టణాన్ని ఫెడరల్ నైజీరియన్ సైనికులు 15వ తేదీన ఆక్రమించుకున్నట్టు నైజీరియా రేడియో ప్రకటించింది.

నేడే మ్యాట్నీతో
బ్రహ్మాండమైన ప్రారంభం!
మక్కా యాత్ర సందర్శనకు
అపూర్వ అవకాశం!
రమామహల్ — ఏలూరు

నూరే ఇస్లాం
(ఇస్లాం మతంయొక్క పవిత్ర కథ)
దియారే హబీబ్
దిలీప్‌కుమార్ కామెంటరీతో
మక్కా, మదీనా, అజ్మీర్, గుల్బర్గా, ఢిల్లీ, అరేబియా దేశాలు, పుణ్యక్షేత్రములు చూపబడును.
ఇంటర్నేషనల్ పిక్చర్సు రిలీజ్.





Printed and Published by K. L. N.Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.